# కరీంనగర్ వార్త


కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 11, సెప్టెంబర్ 2024 16 పేజీలు




## కరీంనగర్ - హసన్ పర్తి కొత్త రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వండి

### రైల్వే మంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్-హసన్ పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక(డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.

2లో...

## గ్రామాలల్లో పెరుగుతున్న డెంగ్యూ



- చెత్తాచెదారంతో నిండిపోయిన మురికి కాలువలు
- నీటి నిల్వలతో విజృంభిస్తున్న దోమలు
- గ్రామాల్లో పెరుగుతున్న డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ కేసులు
- ఇప్పటికే జ్వరాలతో ఆరుగురు మృతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించగా గ్రామాలలో వారు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో ఆయా గ్రామాలు చెత్తాచెదారం, మురుగునీటితో నిండిపోయి దోమలు విజృంభించడంతో విష జ్వరాలు వ్యాపించగా పలువురు మృతి చెందుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి 5 మున్సిపాలిటీలుతో పాటు 20 మండలాలు ఉన్నాయి. ఫిబ్రవరి 1 నాటికి గ్రామ సర్పంచ్ల పదవికాలం పూర్తికావడంతో ప్రభుత్వం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. గ్రామాలలో ఒక్కొక్క స్పెషల్ ఆఫీసర్‌ను 4 నుండి 6 గ్రామాలకు నియమించడంతో వారు ఆయా గ్రామాలకు వెళ్లి విధులు నిర్వర్తించడంలో సమయం సరిపోక ఆయా గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటున్నాయి.

2 లో..

## సప్తగిరి హాస్పిటల్‌పై సిఐడి అధికారుల పంజా

2 లో..





### మాజీ పిఆర్‌వోను అదుపులోకి తీసుకున్న అధికారులు..?

### డాక్టర్‌లపై బిగిస్తున్న ఉచ్చు.. అరెస్టులకు రంగం సిద్ధం..?

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న ఏ దిక్కులేని పేదలకు పెద్ద పెద్ద రోగాలు వచ్చినప్పుడు వారికి బాసటగా మేమున్నామంటూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి.. సిఎం సహాయనిధి కింద నిబంధనలకు లోబడి ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నది. దీనినే అదునుగా చూసిన కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పట్టణానికి చెందిన సప్తగిరి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు ఏకంగా ముఖ్యమంత్రి సహానిధికే తూట్లు పొడిచారు. దీనితో అప్రమత్తమైన రాష్ట్ర సిఐడి పోలీస్ శాఖ డిపార్ట్‌మెంట్ ఒక్కసారిగా అప్రమత్తమై.. ప్రభుత్వ సొమ్ముకు గండిపడకుండా ఎక్కడిక్కడ కట్టడి చేస్తూ వస్తుంది.

## ప్రతి రోగికి పరీక్షలు చేయాలి

- గ్రామాలలో ఫాగింగ్ చేసి పిచ్చి మొక్కలు తొలగించాలి
- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి గ్రామాన్ని సందర్శించాలి
- నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై చర్యలు
- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రతిరోగికి రక్త పరీక్షలు చేసి ప్రతి గ్రామంలో ఫాగింగ్‌తో పాటు పిచ్చి మొక్కలు తొలగించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

2లో...

## రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### హిట్ అండ్ రన్ జిల్లా సాయి కమిటి సమావేశంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారలకు అదేశించారు. హిట్ అండ్ రన్ అంశంపై జిల్లా స్థాయి కమిటి సమావేశం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్యక్షతన నిర్వహించారు.



2లో...

# సప్తగిరి హాస్పిటల్‌పై సిఐడి అధికారుల పంజా

మొదటి పేజీ తరువాయి...

దీనినే అదునుగా చూసిన కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పట్టణానికి చెందిన సప్తగిరి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు ఏకంగా ముఖ్యమంత్రి సహానిధికే తూట్లు పొడిచారు. దీనితో అప్రమత్తమైన రాష్ట్ర సిఐడి పోలీస్ శాఖ డిపార్ట్‌మెంట్ ఒక్కసారిగా అప్రమత్తమై.. ప్రభుత్వ సొమ్ముకు గండిపడకుండా ఎక్కడిక్కడ కట్టడి చేస్తూ వస్తుంది. గత నెలలో సప్తగిరి ఆసుపత్రి సిఎంఆర్ఎఫ్ నిధులపై జిల్లా సిఐడి అధికారి సిహెచ్ శ్రీనివాస్ అధేశాల మేరకు బృందాలుగా వచ్చిన అధికారులు సప్తగిరి హాస్పిటల్ రికార్డులను తనిఖీ చేసి అవసరమున్న రికార్డులను స్వాధీనం చేసుకుని వెళ్లారు. నెల రోజులు తిరగకముందే మంగళవారం ఐదుగురు సభ్యులు కల్గిన జిల్లా సిఐడి అధికారుల బృందం ఉదయం జమ్మికుంట సప్తగిరి ఆసుపత్రికి వచ్చి వారి వద్ద ఉన్న నిజాలను



ఆసుపత్రి వైద్యుల ముందు ఉంచి, మూడు గంటల పాటు విచారణ చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ విచారణలో గతంలో ఈ ఆసుపత్రిలో పనిచేసిన తోర్నె సంతోష్ అనే పిఆర్‌వో ఆసుపత్రిలో పలు అక్రమాలకు, ఆసుపత్రి యజమాన్యానికి తెలియకుండా పాల్పడినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లక్ష్మినారయణ, డాక్టర్ వంశీలు సిఐడి అధికారులకు అనాడే వివరణ ఇవ్వడంతో అప్రమత్తమైన సిఐడి అధికారులు గడిచిన 20రోజుల సమయంలో పూర్వపరాలను సేకరించి, ఉదయమే జమ్మికుంటకు వచ్చిన సిఐడి అధికార బృందం గతంలో పనిచేసిన పిఆర్‌వో సంతోష్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపినట్లు...? పట్టణంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి..? సంతోష్‌ను అదుపులోకి తీసుకున్నారా...? లేదా అన్న విషయం అధికారులు బయటకు పొక్కనివ్వడం లేదు. సప్తగిరి ఆసుపత్రిలో పెద్ద మొత్తంలోనే నకిలీ ఆపరేషన్లు, కేషీట్లు సృష్టించి రిపోర్టులు తయారుచేసి సిఎంఆర్ఎఫ్ నిధులు స్వాహా చేసినట్లు సిఐడి అధికారులు నివేదికల్లో వెల్లడైనట్లు తెలుస్తుంది. జమ్మికుంటకు వచ్చిన సిఐడి అధికారుల బృందం కంప్యూటర్ టెక్నాలజీలో నిష్ణాత్తుడైన ఆపరేటర్‌ను ఆసుపత్రికి తీసుకువచ్చి కంప్యూటర్‌లో దాగి నిక్షిప్తమై ఉన్న ఆసుపత్రి సమాచారాన్ని సిఐడి అధికారులు వెలికితీసి చేజేకించుకున్నట్లు తెలిసింది. జమ్మికుంట సప్తగిరి హాస్పిటల్‌తో పాటు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శ్రీసాయి హాస్పిటల్‌లో సిఐడి అధికారులు విచారణ జరిపినట్లు తెలుస్తుంది. కొద్ది రోజుల్లో పాత కరీంనగర్ జిల్లాలోని రెండు ఆసుపత్రులతో పాటు హైద్రాబాద్, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల పరిధిలో




సిఎంఆర్ఎఫ్ నిధులు గోల్‌మాల్‌కు పాల్పడ్డ 28 ప్రైవేట్ ఆసుపత్రులపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. జమ్మికుంట సప్తగిరి హాస్పిటల్‌లో జరుగుతున్న సిఎంఆర్ఎఫ్ గోల్‌మాల్‌పై గతంలో ఆసుపత్రిపై వచ్చిన భృణ హత్యల కేసులపై సిఐడి అధికారులు పకడ్బందిగా నివేదికలు తయారు చేసినట్లు తెలుస్తుంది. అక్రమాలకు పాల్పడుతున్న సప్తగిరి హాస్పిటల్ వైద్యులకు ఈ నివేదికల వల్ల ఉచ్చుబిగిస్తుండడంతో డాక్టర్లను ఎప్పుడైన సిఐడి అధికారులు అరెస్టులు చేసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్‌లపై.. 50-50 వాటాలు పంచుకున్నట్లు వెల్లడి.. ?**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సిఎంఆర్ఎఫ్ నిధుల స్వాహాతో పాటు నేడు మార్కెట్‌లో ఆరోగ్య భీమా పథకాలు అనేక కంపెనీలు అన్ని వర్గాల ప్రజలకు ఇన్సూరెన్స్ అవకాశాలు కల్పిస్తున్నాయి. ఇలాంటి ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలకు చెందిన వందల కేసులను ఆసుపత్రిలో పేషంట్ వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు, జాయినింగ్ కే షీట్ నమోదు, అపరేషన్లు జరగకున్న జరిగినట్లు రిపోర్టులు సృష్టించి, మందుల ప్రిస్కిప్షన్‌తో పాటు ఆసుపత్రి నుండి పేషంట్ డిశ్చార్జ్ రిపోర్టులను తయారు చేసి, ఇన్సూరెన్స్ కంపెనీల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొట్టినట్లు సిఐడి అధికారుల విచారణలో తీగలాతుంటే డొంక కదులుతుంది..? వచ్చిన సొమ్ములో ఇన్సూరెన్స్ చేసుకున్న పేషంట్‌కు 50శాతం, ఆసుపత్రి డాక్టర్లకు 50 శాతం ప్రైవేట్ కంపెనీల నుండి నిధులు కొల్లగొట్టినట్లు తెలుస్తుంది..? సప్తగిరి ఆసుపత్రిలో కరోనా వ్యాధి వచ్చిన కాలం నుండి ఈరోజు వరకు పల్మొలోజిస్టు (చాతి, చెస్ట్) వైద్యులు లేకున్న ఈ ఆసుపత్రిలోని వైద్యుడే పల్మాలాజిస్టు వైద్యుని పేరు మీద వైద్యం చేసినట్లు డాక్టర్ ప్రిస్కిప్షన్లు, ఫోర్జరి సంతకాలు, సమాచారం సిఐడి అధికారుల చేతికి చిక్కినట్లు తెలుస్తుంది. ఈ ఆసుపత్రిలో గత 10 సంవత్సరాలుగా పనిచేసిన పిఆర్‌వోలను సిఐడి అధికారులు నిశితంగా విచారణ జరిపితే అధారాలతో మరిన్ని అక్రమాలు వెలుగుచూస్తాయని జమ్మికుంట పట్టణ ప్రజలు వాపోతున్నారు.



## కరీంనగర్ - హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు అగేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి రోగికి పరీక్షలు చేయాలి



మొదటి పేజీ తరువాయి...

రీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లకు హెల్త్ సూపర్వైజర్, ఎంపిడివో ఎంపివోలకు మంగళవారం జిల్లా కలెక్టర్ విసి తీసుకోవడం జరిగింది. డెంగ్యూ సిట్యుయేషన్ జిల్లాలో ఏ విధంగా ఉందని సుదీర్ఘంగా చర్చించి సూచనలు ఇవ్వడం జరిగింది. అన్ని ఫీవర్ కేసులకు డెంగ్యూ మలేరియా చికెన్‌గున్యా టెస్టులు చేయాలని చెప్పారు. అన్ని గ్రామాల్లో ఫాగింగ్ చేయాలి. పిచ్చి మొక్కలను తొలగించాలని జ్వరాలు వచ్చే చోట విస్తృతంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఫాలో అప్ చేయాలని చికిత్స డిలే లేకుండా చూడాలని, సీరియస్ కేసులను తొందరగా అడ్మిట్ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గౌతంరెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ సంయుద్దీన్, డిఆర్‌డిఓ రఘువరన్ డిడబ్ల్యూ ఓ నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందించాలి

మొదటి పేజీ తరువాయి...

హిట్ అండ్ రన్ అంశంపై జిల్లా స్థాయి కమిటి సమావేశం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రిం కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద బాధితులు వారి కుటుంబ సభ్యులకు నిర్ణయించిన గడువులోగా రెవెన్యూ పోలీస్ అధికారులు నివేదిక ప్రకారం పరిహారం ఇవ్వలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేల పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ పోలీస్ అధికారులు కోర్టు గైడ్లెన్స్ ప్రకారం కేసుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రమేష్, వేములవాడ అర్డీవో రాజేశ్వర్, డిఎంహెచ్ఓ వసంతరావు, డిటివో లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







## పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

మొదటి పేజీ తరువాయి...

త్రాగునీరు సరఫరాతో పాటు, డ్రైనేజీలలో చెత్తాచెదారం తీయకపోవడం రోడ్లు శుభ్రం చేయకపోవడం వీధిలైట్లు వెలుగకపోవడంతోపాటు పలు సమస్యలతో గ్రామాలలో ప్రజలు సతమతమవతున్నారు. అంతే కాకుండా వర్షాకాలం జూన్ 20 నుండి మొదలు కాగా గత నెల రోజుల నుండి వర్షాలు తీవ్రంగా కురవడంతో గ్రామాలు పట్టణాలలో మురుకి నీరు నిలిచిపోయి దుర్గందం విరజిల్లుతున్నాయి. దీంతో మురికి కాలువలో నీరు నిలవడం ఇండ్లచుట్టూ చెత్తాచెదారంతో నీరు నిలవడంతో దోమలు విజృంబించడంతో గ్రామాల్లోని ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. జిల్లాలో 380 గ్రామ పంచాయతీలు ఉండగా ఆ గ్రామాలలో సరైన వైద్య సలహాలు సూచనలు ఇవ్వకపోవడంతో జ్వరం వచ్చినప్పుడు రోగులు నిర్లక్ష్యం వహించగా పలువురు మృతి చెందుతున్నారు. ఆయా గ్రామాలలో జ్వరం వచ్చిన వారు ఇంటి వద్దనే ఆర్ఎంపి పిఎంపిలతో వైద్యం చేయించుకొని వారం పదిరోజులు ఇంటి వద్ద ఉండి వ్యాధి తీవ్రమైన తదుపరి ఆసుపత్రి తరలించగా అప్పటికే వ్యాధి తీవ్రం కావడంతో మృతి చెందుతున్నారు. వారం రోజులలో జగిత్యాల మండలం తిప్పన్నపేటలో నలుగురు మృతిచెందగా వెల్గటూర్ మండలం స్తంభంపల్లిలో ఒకర మృతి చెందగా ధర్మపురిలో జ్వరంతో మరొక బాలుడు మృతి చెందాడు. వారం రోజులలో ఆరుగురు జ్వరాలతో మృతి చెందడంతో జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామాలలో సరియైన శుభ్రత పాటించకపోవడంతో నీటిని నిల్వాలు ఉండడం చేతనే లార్వాలు పెంపొంది దోమలు విజృంభిస్తున్నాయని ఆయా గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాలు సందర్శించాలని ఆయా గ్రామాలలో స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టి చెత్తాచెదారం తొలగించడంతో పాటు మురికి కాలువలో ఉన్నచెత్తను తొలగించాలని మురికి నీరు లేకుండా చూడాలని ఫాగింగ్ చేసి దోమలను నివారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





టోకెన్ సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం బతుకమ్మ ఆడుకుంటూ నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ఎన్నేళ్ల నుంచి నిరసన ధర్నాలు దీక్షలు చేపట్టినప్పటికీ గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రూ.10 వేలు వేతనం చెల్లించే విధంగా జీవో తీసి వెంటనే కార్మికులకున్యాయం చేయాలని అన్నారు. కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేసి విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోవడం లేదని చార్జీలు 25 రూపాయలకు పెంచాలని గ్యాస్,వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చేయాలని కోరారు. కోడిగుడ్లు, రాగిజావ, అల్పాహారం,5 నెలల నుండి పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటియు నాయకులు సుధారి రాములు,ఎండి ముక్రం,హనుమంతు, వెన్న మహేష్,దేవదాస్, కిరణ్‌కుమార్,నరస్వతి శారద,లక్ష్మి జమున పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని మంగళవారం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తలపించే విధంగా కొడిమ్యాలలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించిన కమిటీ సభ్యులను అర్చకులను దాతలను అభినందించారు. 25 వేల రూపాయలను ఆలయ అభివృద్ధి కొరకు అందజేశారు. భవిష్యత్తులోఆలయ అభివృద్ధికి మరింత సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు.వారి వెంట జగిత్యాల ఆల్ఫోర్స్ సిబ్బంది బారాస కొడిమ్యాల మండల బారాస అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,సాగర్,రమణ,మహిపాల్,కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా గుర్తింపు

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

పెగడపల్లి- ప్రభాతవార్త :



ఐదు సంవత్సరాల పిల్లల్లో లోప పోషణను, గర్భినిలు, బాలింతలకు రక్త హీనతను నివారించి పోషణ స్థాయిని పెంపొదించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. మండలంలోని నామాపూర్ గ్రామంలో మంగళవారం మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ హాజరయ్యారు. పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రోగులను వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. నామాపూర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన పోషక ఆహార ప్రదర్శనను అధికారులతో కలిసి చూసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఐదు సంవత్సరాల పిల్లల్లో లోప పోషణ నివారించడానికి పోషణ మాసం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అంగన్‌వాడి ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని ద్వారా పోషణ స్థాయి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల ఎత్తులు, బరువులు నెలవారి క్రమం తప్పకుండా చూసుకోవాలని తల్లులకు సూచించారు. ఈ సంవత్సరం నుండి అంగన్‌వాడి కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా ప్రభుత్వంచే గుర్తింపు పొందినందున పిల్లలకు ప్రత్యేకమైన పాఠ్యాంశాలను రూపొందించినట్లు తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలో పిల్లలకు శారీరక అభివృద్ధితో పాటుమానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సరైన చికిత్స అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, డిపివో రఘువరన్, ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రావు, తహసీల్దార్ రవీందర్, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో మహేందర్, వైద్యాధికారి నరేష్, ఐసీడీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ పెట్రోల్ బంక్ పున: ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్(ప్రభాత వార్త):**

మండల పరిధిలోని పోరండ్ల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ను మంగళవారం పున:ప్రారంబించారు.కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌కొండూరి రవిందర్ రావుతో కలిసి సంయుక్తంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెట్రోల్ బంక్‌ను ప్రాంబించారు. అనంతరం బంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో రైతులతో మాట్లాడారు.సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బంక్‌ను రైతులు సద్వినియోగం చేసుకొని సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఏకకాలంలో రైతులకు రెండులక్షల రుణమాఫీ చేసిందన్నారు.రైతులు బ్యాంక్ ద్వారాఅన్ని రకాల సేవలను పొంది బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఒకప్పుడు నష్టాల్లో ఉన్న కరీంనగర్ బ్యాంక్ లాభాల బాటలో నడుస్తుందని తెలిపారు. రైతుల బ్యాంక్ గా ఉన్న సహకారా బ్యాంక్ కు తన వంతు సహకారం అందిస్తానన్నారు.



## నేరాలు-దారుణాలు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 9వ వార్డుకి చెందిన మాజీ కౌన్సిలర్ అన్వర్ అలీ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను,పట్టణానికి చెందిన ముసిపట్ల ఆంజనేయులు ఆర్టీసి రిటైర్డు కండక్టర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను,జగిత్యాల పట్టణ 16వ వార్డుకిచెందిన చెంద్రపల్కు చిన్న పద్మభూషణ్ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్.వారి వెంట నాయకులు ఉన్నారు.

# సలాక దొంగ రిమాండ్

**-ముగ్గురు పరారు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న హైలెవల్ బ్రిడ్జికి సంబంధించి మంగళవారం తెల్లవారుజామున ఐరన్ దొంగతనానికి పాల్పడిన కేసులో కడమంచి రమేష్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. నల్గురిలో ఒక్కరు పట్టుపడగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దాదాపు రెండు క్వింటాళ్ల ఐరన్ తరలించడానికి ఉపయోగించిన ట్రాలీని సీజ్ చేసినట్లు వివరించారు. ఐరన్ దొంగతనం కేసులో పరారీలో ఉన్న ముగ్గురికై అన్వేషిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జూలపల్లి మండలంను సందర్శించిన డిపిఓ

**జూలపల్లి,ప్రభాతవార్త :**

నూతనంగా వచ్చిన పెద్దపల్లి డిపిఓ వీర బుచ్చయ్యను మంగళవారం



రోజున జూలపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జూలపల్లి మండలంను సందర్శించడం జరిగింది. పెద్దపూర్,జూలపల్లి గ్రామాలలోని శానిటైజేషన్ చూడడం జరిగింది. అలాగే మండల కేంద్రంలో ఓటర్ లిస్ట్ ప్రిపరేషన్ పై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఎంపిఓ అనిల్‌రెడ్డి,కార్యాలయ సిబ్బంది, పలు గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన కుంకుమ పూజలు

**కాల్వశ్రీరాంనగర్,ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉశన్నపల్లి గ్రామంలో గణేష్ అన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం అంబరీష్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి పాడిపంటలు మాంగళ్యాన్ని చల్లగా చూడాలని కోరారు. అనంతరం గణేష్ నికి రకరకాల పిండి వంటలతో నూటకి నైవేద్యాన్ని తిరుమల,తిరుపతి సేవ మహిళలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

**మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య**

కోరుట్ల, ప్రభాతవార్త



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయాలను కొనసాగిద్దామని కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ అన్నారు. పట్టణంలోని ఝూన్సీ రోడ్ ప్రాంతంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మున్సిపల్ పక్షాన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ లావణ్య, కమీషనర్ బట్టు తిరుపతిలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రజక సంఘ నాయకులు నిమ్మల వెంకటనర్సయ్య, బొర్రగల్ల నారాయణ, చంద్రగిరి శంకర్, నాగెల్లి లక్ష్మీనారాయణ, కొమ్మనపల్లి శ్రీనివాస్, గొల్లపల్లి అంజయ్య, మునిగంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త


షెడ్యూల్ కులాల జనాభా దామాషా ప్రకారం ఎబీసీడీ వర్గీకరణ కావాలనే న్యాయం పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించినట్లు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ అంటే కేవలం మాల, మాదిగల పంచాయితీ కాదని 59కులాల న్యాయబద్ధమైన పోరాటమన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుంటుందని అసెంబ్లీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఆశ పెట్టుకొని వేచి చూస్తునా న్నరని, వారికి తగిన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ప్రకారం నియమాకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ జిల్లా అధ్యక్షుడు దూమల గంగారాం, సురుగు శ్రీను, నాయకులు సతీష్, కిషన్, రాజేష్, గంగారాం, సంజీవ్, ప్రశాంత్,



రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుద్ధ్య లోపం వల్ల విష జ్వరాల విజృంభన

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం చుట్టుప్రక్కల రూరల్ గ్రామాలలో పరిశుద్ధ్యం పాటించక నీటి నిల్వాలతో దోమలు సంతతి పెరగడంతో విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి.డ్రైనేజీ కాలువలో నీరు అధికంగా నిల్వ ఉండడం చెత్తాచెదారం పేరకపోవడం బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు అధికంగా ఉండడంతో డ్రైనేజీ అనుకొని ఉన్న ఇండ్లలో ఎక్కువగా జ్వరాల పాలు అవుతున్నారు.ఇటీవల తిప్పన్నపేట గ్రామంలో నాలుగు రోజుల వ్యవధిలో నలుగురు మరణించడం జరిగింది. గ్రామంలో సర్పంచ్ పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయతీని పట్టించుకున్న నాధుడే లేడు.ప్రభుత్వం నియమించిన అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరించడంతో గ్రామం పంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విషజ్వరాల పాలిట నుండి కాపాడాల్సిందిగా విషజ్వరాల పాలిట నుండి కాపాడాల్సిందిగా ఆయ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో మూడోరోజు వినాయకునికి ప్రజలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలువురు పాల్గొని ప్రజలు సుఖశాంతులతో చల్లంగా ఉండాలని వినాయకునికి పూజలు చేస్తున్నారు. గణేశునికి ఇష్టమైన రకరకాల పిండి వంటలు చేస్తూ విఘ్నేశ్వరుడికి సమర్పిస్తున్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని రాఘవపట్నం,గొల్లపల్లిలో గణేష్ మండపాల వద్ద పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.రాఘవపట్నం గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడిలో గొల్లపల్లి మాల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నెలకొల్పిన గణపతి మండపాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమాలలో గౌడ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సభ్యులు మాల సంఘం సభ్యులు జనుప సంజీవ్,జనుప అశోక్,బోజనపు శ్రీనివాస్,జనుప శ్రీనివాస్,బొడుగం గంగస్వామి,పోనగంటి రత్నం,మ్యాదరి రమేష్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న వేలం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఒక సంవత్సరం ఆలయంలో కొబ్బరి కాయలు, పూజసామాను, పూలు, పూలదండలు అమ్ముకొను, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనే హక్కులకు ఈ నెల 16న వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కాంతారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలో సరైన పాట రానందున మళ్లీ ఈ నెల 16న నిర్వహించనున్నామని, వేలం పాటలో పాల్గొనే వారు ఆలయానికి రావాలని సూచించారు.

# కోరుట్ల వార్త

## వాసవీ దేవాలయంలో వినాయకునికి గరికపూజ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం వినాయకునికి గరికపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, మహిళలకే కుంకుమపూజ చేపట్టారు. గరికతో వినాయకున్ని అందంగా అలంకరించారు. భక్తులకు విఘ్నేశ్వరునికి పూలు, పండ్లు, ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో సహస్ర వడ పూజ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో గల శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి సహస్ర వడ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు మహిళలకే మంగళగౌరీ వ్రతాలు చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పట్టణానికి చెందిన ఠాకూర్ జితేందర్‌సింగ్–కవిత దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, అర్చకులు ఉద్దంటి శ్రీకాంత్, శ్యాంసుందర్, శ్రీధర్, మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, అన్నం హరీష్, గాండ్లోజి రాజయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో వినాయకుని వద్ద పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం కావాలని మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల మోరపల్లి గ్రామంలో మంగళవార చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా పరిషత్ తొలి చైర్మన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎదురించి కొట్లాడిన చాకలి ఐలమ్మ దీరత్వం మహిళలందరికీ స్ఫూర్తి దాయకం అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేశారన్నారు.ప్రజావ్యతిరేక పాలనపై దిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటన తత్వం ఎల్లవేళలా ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు కమలాకర్‌రావు,పడిగేల గంగారెడ్డి,బొలిశెట్టి గంగారెడ్డి,తిరుపతి,ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్,రూరల్ మండల యూత్ అధ్యక్షుడు సదానందం,చల్‌గల్ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్,రూరల్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాలే చందు,రజక సంఘం నాయకులు లింగన్న,బక్కన్న,గంగన్న,భూమరాజం,రజక సంఘం కుల సభ్యులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్దుల ఆత్మహత్యల నివారణ పిల్లల బాధ్యత

### సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

వృద్దుల ఆత్మహత్యల నివారణ వారి పిల్లల సామాజిక బాధ్యత అని అన్ని మతాలు ఆత్మహత్యలను మహాపాతకంగా పేర్కొంటున్నాయని తెలంగాణ ఆలసీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు.మంగళవారం అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ సంపదలను ఆస్తులను పిల్లలకు ఇచ్చే తల్లిదండ్రులైన వృద్దులను కొంతకాలం తర్వాత స్వంత ఇళ్ల నుండి వెళ్లగొట్టడం లేదా వృద్దుల సంరక్షణ గృహాల్లో అనాథ శరణాలయాల్లో నెట్టడంతో మానసిక హింసకు గురవుతున్నారన్నారు.వైద్య చికిత్స ఖర్చులకు వైద్య భీమా ప్రణాళికలు లేకపోవడంతో పిల్లల నిరాధరణకు గురైన వృద్దులైన తల్లిదండ్రులు తమ ఆత్మహత్యలే శరణ్యం అని నమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి ఏటా సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,సీనియర్ న్యాయవాది, సతీష్‌రాజ్,సింగం గంగాధర్,కె.సత్యనారాయణ, దేవేందర్‌రావు, నారాయణ, పబ్బా శివానందం,బి.రాజేశ్వర్,పి.నర్సింగారావు,ఒజ్జల బుచ్చి రెడ్డి,కరుణ, కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,వివిధ మండలాల గ్రామాల సీనియర్ సిటిజెన్ల యువజన మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిచ్చు రేపుతున్న బాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణం

- ఒకే గ్రామానికి చెందిన రైతులు అనుమతి ఇవ్వద్దని, ఇవ్వాలని రెండు గ్రూపులు విడిపోయిన వైనం
- అధికారులకు పోటాపోటీగా వినతిపత్రాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ప్రశాంత వాతావరణంలో రైతులు,గ్రామస్తులు కలిసి మెలిసి ఉండే ఆ గ్రామంలో బాయిల్డ్ రైస్ నిర్మాణం చిచ్చు రేపింది.పూర్తి వివరాల్లోకి వెళితే గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామంలో వెంగళాపూర్,లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన రైతులు కలిసి గ్రామ పొలిమేరలో బాయిల్డ్ రైస్‌మిల్ నిర్మాణం చేస్తామని అనుమతుల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు.గ్రామానికి చెందిన కొందరు రైతులు రైస్‌మిల్ నిర్మాణం వల్ల గ్రామంలోని వాతావరణం కలుషితమై కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని అనుమతులు ఇవ్వవద్దంటూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ విషయం తెలుసుకున్న మరికొందరు గ్రామ రైతులు మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిర్మాణం వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పండించిన వడ్లను ఇక్కడే అమ్ముకునే అవకాశముండటంతో పాటు కొంత మందికి ఉపాధి దొరుకుతుందని నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని వారు అధికారులను కోరుతున్నారు.కాగా సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో రెండు వర్గాల రైతులు జిల్లా కలెక్టర్,గొల్లపల్లి తహశీల్దార్,ఎంపిడివోలకు వేరువేరుగా వినతిపత్రాలు అందించారు.గ్రామంలో ప్రజలు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఏమి జరుగుతుందో అని మండల నాయకులు,ప్రజలు గమనిస్తున్నారు.ఏది ఏమైనా అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.





## టిపిసిసి అధ్యక్షుని కలిసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లూరి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఇటీవల నూతనంగా ఎన్నికైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం నాడుజిల్లాకు చెందిన ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు.కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా వారి వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



## బీర్‌పూర్ మండలంలో బిజెపి పార్టీలో చేరికలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంకుటల రాజేశంలక్ష్మి శ్రీజ వేముల రమేష్,ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీర్‌పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఆడేపు నర్సయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరగా జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాత పద్మరమేష్,మాజీ సర్పంచ్ గర్షకుర్తి శిల్పరమేష్,మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్,మెరుపు గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు పిపిఆర్ టీకాలు వేయించాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



వాతావరణంలో మార్పులు వైరస్ వల్ల పశువులకు పిపిఆర్ వ్యాధి సంక్రమిస్తుందని నివారణకు టీకాలు వేయించాలని వెనుగుమట్ల పశువైద్య శాల ఇంచార్జీ డాక్టర్ అన్నారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు ఉచితంగా పొరుడు రోగం (పిపిఆర్) వ్యాధి నివారణ టీకాలు గొల్లపల్లి మండలంలోని బొంకూర్ గ్రామంలో వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మనీషా పటేల్ మాట్లాడుతూ పిపిఆర్ అనేది వైరస్ వల్ల వచ్చే వ్యాధని దీనివల్ల గొర్రెలు,మేకల్లో ముక్కు నుండి నోటి నుండి స్రావాలు దగ్గు పారడం,జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఈ వ్యాధి సంక్రమణ ప్రధాన మార్గం శ్వాసకోశ,గాలిలో ఉండే బిందువుల ద్వారా వ్యాధి సోకుతుందని ఆరోగ్యంగా ఉన్న జీవాల నుండి వేరు చేసి చికిత్స అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సంధ్య,సిబ్బంది,గొర్లకాపర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారి జైపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం జగిత్యాల మండలం కల్లెడ ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పన్నపేటలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి టెస్టులు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలోవైద్యాధికారి స్వాతి,పిహెచ్‌సి పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం దోమల నివారణకు నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు.



# బిజెపి సభ్యత్వ నమోదు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : బిజెపి పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ శక్తి కేంద్రాల సమావేశం రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రభారి, పల్లె గంగారెడ్డి మరియు జిల్లా సభ్యత్ నమోదు కన్వీనర్ రఘు ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముఖ్య సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు ప్రతి ఒక్క కార్యకర్త నమోదు చేయాలని దేశంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నారని మోర్చా ప్రతి కార్యకర్త కష్టపడి ఎన్నికల్లో గెలుపుకు సహకారం చేశారని అదేవిధంగా ఈ సభ్యత్వ నమోదు చేయాలని ఎవరైతే సభ్యత్వ నమోదు చేసిన నేరుగా కేంద్ర పార్టీకి చేరుతుందని మన జిల్లాలో అత్యధిక నమోదు చేయాలని ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి బూతు స్థాయిలో ప్రతి కార్యకర్త నాయకులు సభ్యత్వం నమోదు చేయాలని వచ్చేవి గ్రామీణ సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పిటీసీలు ఎలక్షన్లు మరియు పెట్టుకొని ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేసి సభ్యత్వం నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, డాక్టర్ యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, ఏలేటి నరేందర్ రెడ్డి, సదాశివం, ఇల్లెందుల శ్రీనివాస్, పీసరి నరసయ్య, ఎర్ర లక్ష్మి నరసయ్య, మండల అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీలు ముఖ్యమైన నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాదీ కాంప్లెక్స్ నిర్మాణ అవకతవకలపై విచారణ జరపాలి

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో మెట్పల్లి ఖదీకాంప్లెక్స్ నిర్మాణాలలో భారీగా అవతవకలు జరిగాయని పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ ఆరోపించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు మంగళవారం సంబంధిత ఆర్డిఓ, అధికారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ఖాదీ కాంప్లెక్స్ నిర్మాణాలలో అప్పటి స్థానిక ఎమ్మెల్యే నాసిరకమైన నిర్మాణాలను చేపట్టి భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు దీనిని అవకాశంగా తీసుకున్న కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను తుంగలో తొక్కి నాసిరకమైన నిర్మాణాలతో భారీగా దండుకున్నారని మండి పడ్డారు. ప్రస్తుత వర్షాకాల సీజన్లో కాంప్లెక్స్‌లో గల దుకాణాల సముదా యాల భవనాలలో స్లాబులు పెచ్చులూడి వర్షం కురుస్తోందని అప్పుడే గోడలు సైతం బీటలు పారుతున్నాయని అన్నారు. ప్రజాధనాన్ని భారీగా దుర్వినియోగం చేసి అక్రమాలకు సిబిసిఐడిచే విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు బహిర్గత పరచాలని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, ఎండి సైసుద్దీన్, సంగు గంగాధర్, పొన్నాల యల్లేష్, అంబటి హనుమాన్లు, కృష్ణమూర్తి, పల్లికొండ ప్రవీణ్, అంజిరెడ్డి, రాజరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పలువురు అన్నారు. మంగళవారం పెద్దపల్లి తిలక్ నగర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, తాడూరి శ్రీమాన్, భూషణవేణి సురేష్ గౌడ్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం, దేశ్‌ముఖ్‌లతో పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మను, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పైన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బూతగడ్డ సంపత్, సీనియర్ జర్నలిస్ట్ నరేంద్ర చారి, భీమోజీ సురేందర్, రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి అశోక్, దొడ్డుపల్లి జగదీష్, గుడికందుల మల్లయ్య, కంది మారయ్య, పవనూరి లక్ష్మణ్, రాచమల్ల సతీష్, బొడ్డుపల్లి కృష్ణ, రమేష్, కుమారస్వామి, గుడి కందుల శ్రీనివాస్, బొడ్డుపల్లి లక్ష్మణ్, సంపత్, ఎల్లబదారం మొగిలి, చిట్టి శ్రీనివాస్, ముక్కర లక్ష్మయ్య, శ్రీనివాస్, రాజేశం తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆదివాసీ గోండు గూడెం వాసులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : భీర్‌పూర్ మండలం మంగెల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం గోండుగూడెం ప్రజలు నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్‌రావు, మాజీ సర్పంచ్‌లు శారద నరేందర్, మహిపాల్‌రెడ్డి, మారుతి, మాజీ ఎంపిటిసి నారపాక రమేష్, మాజీ ఉపసర్పంచ్ హరీష్, రామచంద్రం, భీంరావు, జలపతి, శ్రీనివాస్, లక్ష్మణ్, మానుకు ప్రవీణ్, వినోద్, గోండు గూడెం ఆదివాసీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ రైతు ఇంటికి వెళ్లి రుణమాఫీ వివరాల సేకరణ

మల్లాపూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీకి అర్హత ఉండి కుటుంబ నిర్ధారణ లేకపోవడం వల్ల రుణమాఫీ కానీ రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి వివరాలను మంగళవారం సేకరించిన మల్లాపూర్ మండల వ్యవసాయ అధికారిని లావణ్య. మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో వయోభారం చెందిన మిట్టపల్లి రాజవ్వ వారి ఇంటి వద్దకు వెళ్లి రుణమాఫీ వివరాలు కుటుంబ నిర్ధారణ పూర్తి చేసిన వ్యవసాయ అధికారులు ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ సంధ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం శేఖర్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి, మిట్టపల్లి శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షున్ని కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన బి.మహేష్ కుమార్ గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## హెచ్.ఐ.వి.పై విద్యార్థులకు అవగాహన

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : హెచ్ఐవి పై ప్రజలు, విద్యార్థులు ఎలాంటి భయాందోళన పడాల్సిన అవసరం లేదని ఐసీటీసీ కౌన్సిలర్ అంగరి రమేష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు మెట్‌పల్లి మండలం వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి ప్రభుత్వ ఐసీటీసీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసారు. ఎయిడ్స్ పేరు వింటేనే భయపడే రోజులు పోయాయి అని, ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై సమాజంలో ఎలాంటి వివక్షత, చూపకూడదని, అనుమానం ఉన్నవాళ్లు ఎలాంటి ఆందోళన చెందకుండా, మెట్‌పల్లి ప్రభుత్వ హాస్పిటల్‌లోని ఐసీటీసీ విభాగంలో సంప్రదిస్తే ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో సిబ్బంది రవళి, పిల్లి రాణి, ప్రధానోపాధ్యాయులు యస్. రవీందర్, ఉపాధ్యాయులు ఏ. నర్సయ్య, విజయకుమార్, జగన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :



లక్ష్మీ గణపతి హోమం 25 మంది దంపతులచే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పురోహితులు మారుతీ శర్మ నేతృత్వంలో హోమం నిర్వహించారు. మొదట లక్ష్మీగణపతి హోమం 25 మంది దంపతుల హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలరపు లింబాద్రి, కటకం శంకర్, చకీలం కేదార్, కొత్త నవీన్, ఎల్మీ రవి, జలందర్, పాంపట్టి అరుణ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :



మెటుపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను మెట్‌పల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పట్టణంలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల జగన్ గౌడ్, గడ్డం రాంరెడ్డి, దాకురి వెంకటేష్, అన్నారపు మనోహర్, రాసమల్ల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



చాకలి ఐలమ్మ పోరాట సూర్తితో ఎంతో మంది మహిళలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అన్నారు.చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సూర్పి వనిత చాలకి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ఎంతో మందిలో చైతన్యం కలిగించేలా పేద ప్రజల అభ్యున్నతికి పోరాడిన మహిళ అని కొనియాడాంను.పోరాట సూర్తి భావితరాలకు తెలియజేసేల జయంతి,వర్ధంతి వేడుకలు ప్రభుత్వ పరంగా నిర్వహించడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట అగయ్య, జిందం చక్రపాణి, ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, దేవదాస్, సత్యనారాయణ, శ్రీనివాస్, రాగుల రాములు, మురళి, దేవదాస్, రజక సంఘం అధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట నిప్పు రవ్వ చాకలి ఐలమ్మ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ సాయుధ పోరాట నిప్పు రవ్వ చాకలి ఐలమ్మ అని కాంగ్రెస మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు. తంగళ్ళపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి కాంగ్రెస్ మండల అధ్యఓడుడు జలగం ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎట్టిచాకిరి భూస్వాములను, దొరలను, పెత్తందారులను బెదిరించి సాయుధ పోరాటం సాగించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పెద్దూరి తిరుపతి, ఆరికె రెడ్డి, మచ్చ శ్రీనివాస్, పొన్నాల పర్స రాములు, రాజశేఖర్, రాపల్లి ఆనందం, ఎగుర్ల ప్రశాంత్, నేరెళ్ల నర్సింగం, మోర లక్ష్మీరాజం, మచ్చ శ్రీనివాస్, చుక్క శేఖర్, ఆసాని సత్యనారాయణ రెడ్డి, మిరాల శ్రీనివాస్



యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, గుగ్గిల అభినయ్, మైనారిటీ హమీద్, బాలు, కరుణాకర్, రాజు, శ్రీనివాస్ గౌడ్, చోటు, రెడ్డి పరశురాములు తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల దూరం

**-పల్లిమక్తలో ఉచిత వైద్య శిబిరం**

**-వైద్యాధికారి వెంకటేష్**

కోనరావుపేట,ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల ప్రబలకుండా దూరంగా ఉంటాయని ఎంఎల్హెచ్పీ ఆర్.వెంకటేష్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల్లిమక్త గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ పథకం ద్వారా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యల యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో రోగుల రక్తపరీక్షలు చేసి, అసరమైనా వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్హెచ్పీ ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ వానకాలం వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత తోపాటు వ్యక్తిగత శుభ్రత కూడా చాలా అసవరమన్నారు. కాచి చల్లారిన నీటి తాగాలనీ, జ్వరం వచ్చిన సమయంలో సొంత వైద్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి రావలన్నారు. వైద్య సిబ్బందితో పాటు వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, వారి సేవలను పూర్తిగా వినియోగించు కోవాలన్నారు.ఇద్దరికి మలేరియా రాపిడ్ టెస్ట్లు చేయగా,నెగిటివ్ వచ్చిందన్నారు.ఇక్కడ ఎంపీవో ఆరీఫ్,పంచాయతీ కార్యదర్శి రాజయ్య,ఎన్ఎం కవిత,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండలంలో అధిక వర్షాలతో ప్రస్తుత పరిస్థితులలో వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ కె.మదన్మోహన్ రెడ్డి మంగళవారం రైతులకు ఒక ప్రకటన ద్వారా అవగాహన కల్పించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పంటలు ముంపునకు గురవడంతో పంటలకు తెగుళ్ళ, చీడ పీడల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం వరి పిలక దశ నుంచి పొట్ట దశలో ఉందని, అధిక వర్షాలతో జింక్ దాతు లోపం, బాక్టీరియా ఎండకు తెగులు సోకే అవకాశం ఉందని అన్నారు. జింక్ దాతు లోపం ఉంటే వర్షం తగ్గిన తరువాత 2 గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. బాక్టీరియా ఎండకు తెగులు లక్షణాలు ఉంటే 0.2 గ్రాములు ప్లాంటోమైసిన్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. పత్తిలో వేరుకుళ్లు తెగులు సోకే అవకాశం ఉంటే దాని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా 1 గ్రాము కార బ్రండజిమ్ మందుని వర్షం తగ్గిన తరువాత లీటర్ నీటికి కలిపి మొక్క మొదళ్ళ తడిచేలా పిచికారి చేయాలని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించాలని తెలిపారు.

## చందుర్తిలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆ రోజుల్లో నిజాం రాష్ట్రం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సబ్బండ వర్గాలకు స్వేచ్ఛ వాయువులందించి భూస్వాములకు, వారి అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురించి ధైర్యంగా నిలబడ్డ వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.






## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



నేతన్నలకు ఉపాధి అవకాశాలకు కల్పించడంపై చీరాల అర్డర్లను అందిస్తామని ఎంతో సంతోషకరం అని మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత అన్నారు. నేతన్న కార్మికులకు జీవోనపాధి శాశ్వత కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాడం జరుగుతుందని అన్నారు. నేతన్నలకు పని కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, వైద్యశివప్రసాద్, గోనే ఎల్లప్ప,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతందని తెలంగాణ సంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో కళజాత 24 వార్డులో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం 10లక్షల పెంపు,గ్యాస్ 500వరకు అందించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సంక్షేమ పథకాలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గృహజ్యోతి,రైతులందరికి 2లక్షల అందించడం జరుగుతుందని అన్నారు.ప్లాస్టిక్ కవర్ వాడకం ఆరోగ్యానికి హానికరం అని అన్నారు. ప్రాణవాయువును అందించే పచ్చని చెట్లను ప్రతి ఒక్కరు చెట్లను పెంచుకోవాలని అన్నారు.వానకాలం వచ్చే వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తగు జాగ్రతలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామచంద్రం, వార్డు కౌన్సిలర్ బుర్ర లక్ష్మీ,గడ్డం శ్రీనివాస్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకం కోసం పోరాటం చేయాలి

**-మాలల ఐక్యవేదిక మండలాధ్యక్షుడు శ్రీనివాస్**

కోనరావుపేట,ప్రభాతవార్త:



మాలల ఐక్య కోసం పోరాటం చేస్తూనే,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకం కోసం సన్నద్ధం కావాలని మాలల ఐక్యవేదిక మండలాధ్యక్షుడు మందాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కోనరావుపేట మండలం నాగారం, నిజామాబాద్, కనగర్తి గ్రామాల్లో మాలల ఐక్యవేదిక గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల హక్కులను కాలరాసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు సంఘటితం అయ్యే సమయం వచ్చిందన్నారు. ప్రతి గ్రామం నుంచి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటాలు చేయాలని సూచించారు. రానున్న రోజులు వర్గీకరణ వ్యతిరేక కమిటీలు నిరంతరం పోరాట స్ఫూర్తితో ఉండాలని సూచించారు. నూతనంగా ఎన్నికైనా అధ్యక్ష,కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసం జనార్ధన్,లింబయ్య, దేవరాజు, కార్యకవర్గ సభ్యులు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ బూత్‌లను పరిశీలించిన కలెక్టర్

**మల్యాల, ప్రభాత వార్త:** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన మల్యాల మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం అనుకొని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను కేంద్రాల వారిగా ఉన్న ఓటర్ల సంఖ్య, కేంద్రాల సంఖ్య, వసతులను ఆయన పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చే వారితో పాటు వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అంతేకాకుండా కేంద్రాలలో మౌళిక వసతులు ఏర్పాట్ల తీరును ఆయన పరిశీలించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**మండల పరిషత్ పాఠశాల తనిఖీ....** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మౌళిక వసతులు, విద్యాబోధన పై ఆయన ఆరా తీశారు. క్లాస్ రూమ్ లో విద్యార్థుల స్థితిగతులు, విద్యాబోధన జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా



ఆదేశించారు. ఆయనతో పాటు డిఆర్‌డివో రఘు వరుణ్, జగిత్యాల ఆర్‌డివో మధుసూదన్, మల్యాల తహశీల్దార్ మునీందర్, ఎంపిడివో స్వాతి, పంచాయతీ అధికారి ప్రవీణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, పిఆర్‌ఏ ఇబ్రహీం, మల్యాల పంచాయతీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ బాబు పాల్గొన్నారు.

# సదరం శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు ఎందరికి పరీక్షలు చేశారో వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్యను అడిగి తెలుసుకున్నారు. 36 మందికి గాను 33 మందికి చేసినట్లు కలెక్టర్ దృష్టికి డాక్టర్ తీసుకెళ్లారు. ఇక్కడ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, డిఆర్‌డిఓ ఏపిఎం పాపారావు తదితరులున్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంత నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం

- జిల్లాలో సుమారు 2791 గణేష్ విగ్రహాల ఏర్పాటు
- మండపాలన్నింటిని జియో ట్యాగ్ చేసిన పోలీసులు
- పెట్రోలింగ్‌తో నిరంతర పర్యవేక్షణ - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని,వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని అన్నారు.గణేష్ మండపాల అనుమతులను ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే సూచించిన జిల్లా పోలీసులు అందుకు అనుగుణంగా ప్రతి మండలం యొక్క సమగ్ర సమాచారాన్ని ఒక క్లిక్‌తో అందుబాటులోకి తీసుకువచ్చేలా పరిజ్ఞానాన్ని వాడుతోంది.జిల్లా వ్యాప్తంగా 2791 వరకు ఈ సంవత్సరం వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.వీటన్నింటికి ఇప్పటికే జియో ట్యాగ్ చేయడం జరిగిందని,మండపాలను క్లిక్ చేస్తే మండపానికి సంబంధించిన పూర్తి వివరాలు అందులో కనిపించేలా పూర్తి వివరాలు సేకరించారని అన్నారు.ఏ మండపం వద్దనైన ఘర్షణ జరిగినట్టుగా సమాచారం వస్తే ఆ మండపం అడ్రస్ వెతకాల్సిన అవసరం లేకుండా జియో ట్యాగింగ్ ద్వారా కేవలం 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకోవడం శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




**పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర పర్యవేక్షణ...** జిల్లాలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల పెట్రోలింగ్ వాహనాలు,బ్లూ కోట్స్ వాహనాలతోరాత్రి,పగలు గణేష్ మండపాలతో పాటుఅన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ వివరించారు.జిల్లాలో నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రతి మండపం వద్ద విధిగా సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా మండపాల నిర్వాహకులతో అవగాహన కల్పించామని అన్నారు.ప్రజలంతా పోలీసులకు సహకరించాలని గణేష్, నవరాత్రులు, నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తుల సంచారం లాంటి సమాచారాన్ని బాధ్యత కలిగిన పౌరులుగా పోలీసులకు తెలియపర్చాలని ఎస్పీ కోరారు.

# దొంగతనం కేసును 24గంటల్లో చేధించిన వేములవాడ రూరల్ పోలీసులు

- ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- వివరాలను వెల్లడించిన వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి




**వేములవాడ, ప్రభాతవార్త:** దొంగతనం కేసును 24గంటల్లోనే చేధించారు వేములవాడ రూరల్ పోలీసులు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం రాజానగర్‌కు చెందిన శ్రీరాముల శ్రీనివాస్ తన ఇంటి పునరుద్ధరణలో భాగంగా తన ఇంటికి కలర్ వేయడానికి వేములవాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు నందెల్లి అనిల్ కుమార్, సయ్యద్ అఫ్రోజ్‌లను కలిసి కలర్ వేయడానికి ఒప్పందం చేసుకొని, గత నెల రోజులుగా ఇంటికి కలర్ వేస్తుండగా ఈ నెల 8న శ్రీనివాస్ తన భార్య కలిసి బెజ్జంకి వెళ్లి వచ్చే సరికి ఇంట్లో ఉన్న హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదని, అనుమానంతో ఇల్లంతా వెతకగా బ్యాగ్ కనిపించలేదని, బ్యాగ్‌లో 25 గ్రాముల బంగారం ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐ మారుతి, సిబ్బందితో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా, ఇంటికి కొద్ది దూరంలో బ్యాగ్ కనిపించిందని, ఆ బ్యాగ్‌పై కలర్ మరకలు ఉండగా, ఇల్లుకు కలర్ వేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను రాజానగర్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా, దొంగతనం చేసినట్లు ఒప్పుకోగా వారి వద్ద నుంచి 25 గ్రాముల బంగారం పట్టుకొని స్వాధీనం చేసుకున్నారని, వారిని రిమాండ్ తరలించామని ఎఎస్పీ తెలిపారు. దొంగతనం కేసును చాకచక్యంగా చేధించిన వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, సిబ్బంది తిరుపతి, శంకర్, యాకుబ్, రాజశేఖర్, వెంకటేష్‌లను ఎఎస్పీ అభినందించారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతవరణంలో జరిగేల చర్యలు

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పట్టణంలో గణేష్ ఉత్సవాలు ప్రజలు శాంతియుతంగా,ప్రశాంత వాతవరణంలో జరిగేలా అధికారులు ప్రణాళిక రుపొందించుకోవాలని ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. నమోదు అయిన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు.ఫిర్యాదులలో జ్యాపం చేయకుండా బాధితులకు న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ పరిధిలో రౌడి షీటర్లను ప్రతి రోజు తనఖీ చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కోర్టు పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కాల్ వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు.గణేష్ మండపాలను అధికారులు సిబ్బంది తరుచు సందర్శించాలని అన్నారు. రాత్రి సమయంలో 10 గంటల



వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించుకోవాలని మండపాల్లో శోభయాత్ర సమయంలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని వివరించాలని అన్నారు. ఎస్పి వెంట డిఎస్పి చంద్రశేఖర్ ,సిఐ కృష్ణ తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైనా వైద్య సేవలు అందిస్తాం

- ప్రభుత్వ హస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

**జమ్మికుంట,ప్రభాత వార్త:** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైనా వైద్య సేవలు అందిస్తాం అని జమ్మికుంట ప్రభుత్వ హస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ హస్పటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంచార్జీగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఇకపై జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించి డెలివరీలను జమ్మికుంటలోని ఆసుపత్రిలో చేయడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. వారానికి రెండు రోజులు సోమవారం గురువారం గర్భిణీ స్త్రీలకు మెరుగైనా వైద్య సేవలు అందిస్తామని, ఆ రెండు రోజులు గైనకాలజిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. హస్పటల్ లో ఉన్న సిబ్బందితో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అంది స్తామని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. హస్పటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయవేత్త కావాలనుకుంటున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్‌రెడ్డి

విద్యార్థుల పేరెంట్స్ శ్రేయోభిలాషులు రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహిస్తున్నారు
పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తా
రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో ఎన్నో అనుభవాలు నేర్చుకున్న
కేజి నుండి పిజి వరకు ఎంతో అనుభవం ఉంది
శాసనమండలిలో విద్యారంగ సమస్యలపై నా గళం వినిపిస్తా

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** రాజకీయ వేత్త కావాలనుకుంటున్నాని పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైతే శాసనమండలిలో విద్యారంగ సమస్యలపై నా గళాన్ని వినిపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ సమావేశ మందిరంలో మంగళవారం ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా బిడ్డగా చిన్నగా మొదలైన నా ప్రస్థానం 34 ఏళ్లుగా సక్సెస్ పుల్‌గా కొనసాగుతుందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా మా విద్యా వ్యవస్థను నడుపుతున్నామని నామని ఎంతో మంది విద్యార్థులను విద్యావేత్తలుగా ఉన్నత రంగాలలో ఉన్నారని అన్నారు.ఉత్తర తెలంగాణకు గర్వకారణంగా ఇవాళ ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని పేర్కొన్నారు.కెజి నుండి పిజి వరకు నాకు పూర్తి విద్యారంగంపై అవగాహన ఉన్నదని పేర్కొన్నారు.విద్యార్థుల పేరెంట్స్ శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేయాలనే ఆలోచన ఉన్నదని పట్టభద్రుల ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.శాసన మండలిలో నా వాయిస్ వినిపిస్తానని,ఏ పార్టీకి సంబంధం లేకుండా ఎన్రోల్‌మెంట్ ప్రారంభించాము.త్వరలో ఎన్రోల్‌మెంట్ పూర్తి చేస్తామన్నారు.ఇప్పటికే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సంప్రదించానని ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయనని తెలిపారని పేర్కొన్నారు.ఏ పార్టీలో ప్రస్తుతం సంబంధం లేకుండా ఉన్నాను.అవసరం అయితే ఇండిపెండెంట్‌గా అయినా పోటీ చేయాలని అనుకుంటున్నాని అన్నారు.3 తరాల జనరేషన్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నానని ప్రతి ఒక్కరూ సంప్రదిస్తే ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలని వారి వారి అభిప్రాయాలు తెలిపారని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యారంగంలో ఎనలేని కృషి అందరి అభిప్రాయాలు మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ శాసనమండలిలో విద్యారంగంపై తన గళాన్ని వ్యక్తి విద్యారంగాల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



# విఘ్నాలు తొలగించేది వినాయకుడు

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ పట్టణంలోని పలు వినాయక మండపాలను వెలిచాల రాజేందర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తీగలగుట్టపల్లి, సరస్వతి నగర్, విద్యారణ్యపురి రోడ్ నెంబర్ వన్, శాస్త్రి రోడ్డు, ప్రకాశం గంజ్ టటవర్ సర్కిల్, బోయవాడ, భగత్ నగర్ సర్కిల్, కిసాన్ నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయచోట్ల మండపాల నిర్వాహకులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ.. వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని వేడుకున్నట్లు



పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, పోరండ్ల రమేష్, సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 48 డివిజన్ అధ్యక్షుడు గంగుల దిలీప్ కుమార్, మార్క రాజు, మాడిశెట్టి కిషన్, కట్ట జగన్, పాలేపు కిషన్, కీర్తి శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

**12 కిలోల గంజాయి,రెండు ద్విచక్ర వాహనాలు,5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

**గంజాయి సరఫరా చేసిన విక్రయించిన కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొడిమ్యాల మండలంకు చెందిన ఎడమలపల్లి సాయికుమార్ పూడూర్, తుండు సాయితేజ పూడూర్, కందుల అరుణ్ పూడూర్, ఎడపెల్లి సాకేత్ గౌరాపూర్, పాల రాజు కుమార్ ధరూర్ గ్రామాలు గల వ్యక్తులు గంజాయి ఆంధ్ర ప్రాంతం నుండి సరఫరా చేస్తుంటారని పేర్కొన్నారు. మరో వ్యక్తి అఖిల్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. కొడిమ్యాల ఎస్సై, అతని సిబ్బంది కలిసి మంగళవారం 1.30 గంటలకు పూడూర్ గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన 5గురు వ్యక్తులు గుమిగూడనట్లు సమాచారంతో అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 12 కిలోల గంజాయి, రెండు బైక్‌లు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు గంజాయి వినియోగానికి బానిసలై సులువుగా డబ్బు సంపాధించేందుకు అలవాటు పడ్డారు. ఈ క్రమంలో ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ గ్రామాల్లో గంజాయి లభ్యమవుతున్నట్లు తెలిసింది. అక్కడి నుండి గంజాయిని తీసుకురావాలని అందరూ కలిసి ప్లాన్ వేసుకున్నారు. ఐదుగురు ఒక్కొక్కరి రూ.7 వేలు, ఆరో నిందితుడు రూ.10 వేలు అందించాడు. 2వ తారీఖున బైక్‌పై ఏఓబి గ్రామానికి వెళ్లి రూ.43 వేలు చెల్లించి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి నుండి 16 కిలోల గంజాయిని సేకరించారు. వారు 3వ తారీఖున పూడూర్ గ్రామానికి తిరిగి వచ్చి పూడూర్ గ్రామ శివారులోని పొదల్లో గంజాయి సంచులను దాచిపెట్టారు. ఇందులో నుండి 4వ తారీఖున 4 కిలోల గంజాయిని హైదరాబాద్‌కు తీసుకువెళ్లాడు. మిగిలిన గంజాయిని (12 కిలోలు) పంచుకోవడానికి 5గురు సమావేశమయ్యారని తెలిపారు. గంజాయి సరఫరా వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు డయల్ 100కు సమాచారం అందించాలని అన్నారు. ఇట్టి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై సందీప్, కొడిమ్యాల, హెడ్‌కానిస్టేబుల్ రాజయ్య, కానిస్టేబుల్స్ తిరుమల్, రాజు, వినోద్, మల్యాల సిఐ నీలం రవి, డిఎస్పీ రఘుచందర్, డిఎస్పీ జగిత్యాలలను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించి నగదు రివార్డు అందజేశారు.

# బండి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**-కాంగ్రెస్ పాలకులు హామీలు అమలు చేయకపోతే పదవులకు రాజీనామా చేయాలి**

**-బీఆర్ఎస్ నాయకులు**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




బీఆర్ఎస్ ఔట్ డేటెడ్ పార్టీ అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం అని బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఒక ప్రెస్‌మీట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ పార్టీకి 60 లక్షల కార్యకర్త ఉన్నారని అన్నారు. తెలంగాణ వస్తేనే నువ్వు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రి అయ్యావని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీల నాయకులను గ్రామాల్లోకి రావద్దంటూ నో ఎంట్రీ బోర్డులు పెట్టే రోజులు దగ్గరపడ్డాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి బీఆర్ఎస్ సత్తా చాటుతామని, పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని కాంగ్రెస్ పాలకులు, తెలంగాణ ప్రజలకు బబహిరంగ క్షమాపణ చెప్పి, తెలంగాణ తల్లి విగ్రహం ముందు ముక్కు నేలకు రాయాలని, మీ మీ పదవులకు రాజీనామా చేయాలని, లేనిచే గ్రామాల్లోకి మిమ్మల్ని రానివ్వని పరిస్థితిలు ఎదురవుతాయని, కాంగ్రెస్ పాలకులు మైండ్ గేమ్‌తో 9 నెలల విలువైన కాలాన్ని వృధా చేశారని విమర్శించారు. ఇప్పటికైనా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలను తిట్టడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండని హితవుపలికారు. ఈ ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ నగరం మైనార్టీ అధ్యక్షులు షౌకత్, నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బీఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ యూత్ అధ్యక్షుడు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన బీజేపీ శ్రేణులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ బీజేపీ శ్రేణులు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు కొట్టే మురళీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడలాడించిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తినీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్ కుమార్, కరండ్ల మధుకర్, ఏన్నం ప్రకాష్, గుండారపు సంపత్, పొన్నాల రాము, ఇసపెల్లి మహేష్, కొల్లూరి రాజు, కొత్తకొండ వెంకటసాయి, తుర్తి శ్రీనివాస్, చిక్కుల కిరణ్, భరత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌విజెసిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



మంగళవారం ఉదయం నగరంలోని శ్రీ వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాలలో శరత్ మాక్సి విజన్ సూపరన స్పెసాలిటీ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అత్యధునిక పరికరాలను ఉపయోగించి కళాశాలలోని బాలికలకు, ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కళాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు శరత్ మాక్సి విజన్ వారిని అభినందించారు. విద్యార్థులనుద్దేశిస్తూ పిల్లల్లో పోషకాహార లోపం వలనే కంటి సమస్యలు ఎదురవుతాయని, చిన్ననాటి నుండే ఆకుకూరలు, కూరగాయలు తగిన పౌష్టికాహారం తీసుకుంటే కంటి సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు.

# రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఆదర్శ రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు దుడ్డెల లక్ష్మినారాయణ మాట్లడుతూ దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి అని, రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నాటి చాకలి ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ ఎందరికో ఆదర్శమైందన్నారు. పంచాయితీ కార్యదర్శి గోదారి అజేయ్‌కుమార్, కారోబార్ రాజ్‌కుమార్, ఆదర్శ రజక సంఘం నాయకులు దుడ్డెల అనిల్, రాచర్ల రంగయ్య, కొత్తపెల్లి పరశురాములు, దుడ్డెల సమ్మయ్య, శ్రీనివాస్, రాజేందర్, నాంపల్లి శ్రీధర్, కనుకయ్య, సంజీవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త :

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 74మందికి 16లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మార్కెట్ ఛైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, వైస్‌ఛైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షురాలు దేవేంద్ర, మండల కాంగ్రెస్ నాయకులు గోపు రవీందర్‌రెడ్డి, కనకం కుమార్, కొండ్ర సురేష్, ఎండి.ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల జిపి కార్యదర్శులు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల వివిధ గ్రామాలలోని గ్రామపంచాయతీ



కార్యదర్శులు మంగళవారం నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కారం కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల మోత్కులగూడెం కు చెందిన నిమ్మ కుమారస్వామి అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబానికి చేయూత నిచ్చేందుకై అతనితో 1993 - 94 పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంటలో చదివిన పదవ తరగతి మిత్రులు రూ. 16,300 ఆర్థిక సహాయం అందజేశారు. శోక సంద్రంలో మునిగి ఉన్న కుటుంబాన్ని బాల్యమిత్రులు చేయూతనందించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్రీధర్, ఓల్లాల మధు, రవి, సంపత్, సదానందం, రాజేందర్, రాజమౌళి, మల్లేష్, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు లో గ్రామ స్థాయి వాటాదారుల విశ్లేషణ సమావేశం

### -- వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ గ్రామీణ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి వాటాదారుల విశ్లేషణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డీన్ డా.జి భూపాల్ రాజు చే మార్గ నిర్దేశం చేయబడింది. స్థానిక కమ్యూనిటీల వికేంద్రీకరణ, సాధికారతను చెప్పి పార్టిసిపేటరీ



రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) విధానాన్ని విద్యార్థులకు పరిచయం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారు. (పిఆర్ఏ) అనేది లక్ష్య సమూహం లేదా సంఘానికి ప్రణాళిక, నిర్ణయాధికారాన్ని బదిలీ చేయడానికి ప్రభుత్వం, అభివృద్ధి సంస్థలు ఉపయోగించే పద్ధతి అని విద్యార్థులు వివరించారు. ఈ విధానం కమ్యూనిటి నేతృత్వంలోని అభివృద్ధి పై దృష్టి పెట్టారు. ఇక్కడ స్థానిక వాటాదారులు ప్రాజెక్ట్‌ల ప్రణాళిక, అమలు, మూల్యాంకనంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రావీ పో కోఆర్డినేటర్ శ్రీకాంత్, గ్రామ కో ఆర్డినేటర్ రాథోడ్ లాల్ సహా అధ్యాపకులు, అలాగే విద్యార్థులు శ్రావ్య, దివ్య, శ్యామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రశాంత్ తో పాటు స్థానిక అధికారులు, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, రైతు నాయకులు నద్దునూరి భద్రయ్య, పిల్లల వెంకటేశ్వర్లు, రాజయ్య, వెంకటేష్, చిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక వాటాదారుల మధ్య పరస్పర చర్చను సులభతరం చేసింది. పిఆర్ఏ యొక్క సూత్రాలు, గ్రామీణ అభివృద్ధిలో దాని అన్వయం పై దృష్టి సారించారు. స్థానిక కమ్యూనిటీలను శక్తివంతం చేయడంలో, స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడంలో దాని ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ విద్యార్థులు పిఆర్ఏ గురించి వారి అవగాహనను ప్రదర్శించారు.

## వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలి

### జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలని జమ్మికుంట



మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట ప్రతిమను ఆయన కొనియాడారు. ఆమె ఆశయాలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని, ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వరంగంటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## మల్యాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా శక్తికి ప్రతీకగా



నిలిచిన బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత చిట్యాల ఐలమ్మ వర్ధంతిని మల్యాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడలు

వీణవంక, ప్రభాత వార్త:

నేటి నుండి వీణవంక మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కె. శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈనెల 11న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ టోర్నమెంట్ కమ్ ఎంపిక చేస్తున్నట్లు విద్యాధికారి వివరించారు. ఈ క్రీడల్లో 14,17 సంవత్సరాల లోపు వారు బోనాఫైడ్ ధ్రువపత్రం సమర్పించి పాల్గొనాలని, పూర్తి వివరాలకు పిడి పోతన శ్రీనివాస్ ను సంప్రదించగలరని కోరారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, సంఘం నాయకులు రామడుగు వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తితో ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ ఆనాడు కమ్యూనిస్ట్ పార్టీలో చేరి విష్ణురు దొరలను గడగడ లాడించి పేద ప్రజలకు భూములు పంచిన వీర వనిత చాకలి ఐలమ్మ. ఆమె పోరాటం అందరికి స్ఫూర్తిదాయకమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, సంఘం నాయకులు రామడుగు వెంకటేష్, శాతల్ల విష్ణు, శాతల్ల కుమార్, మచ్చర్ల కిరణ్, రామడుగు చంద్రయ్య, శ్రీనివాస్, శాతల్ల రవి, రెడ్డిరాజుల రాజేశం, రామడుగు శ్రీనివాస్, అడ్డూరి రాయమల్లు, శాతల్ల శ్రీనివాస్, రామడుగు రాజు, సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలకు ఆల్ఫోర్స్ అధినేత వాటర్ కూలర్ అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కరీంనగర్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి మంగళవారం విద్యార్థులకు సౌకర్యవంతమైన వాటర్ కూలర్ తో పాటు 12 కుర్చీలను అందజేశారు. కళాశాలలో నిత్యం విద్యార్థులకు ఉపయోగపడే ఈ సామాగ్రిని అందజేయడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీగా బిజెపి

**- మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత**

**- పెద్దపల్లిలో బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీగా కొనసాగుతుందని మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి నాయకులు గోమాస శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద గల అమర్ చంద్ కళ్యాణ మండపంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే ధ్యేయంగా కంకణబద్ధులై ప్రతి బూత్ నుంచి 200కు తగ్గకుండా నూతన సభ్యత్వాన్ని నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచిన 6 గ్యారెంటీలు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిందని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుముళ్ళ పోచం, చల్లా నారాయణ రెడ్డి, కందుల సంధ్యారాణి, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, కాజీపేట శివాజీ, శీలారపు పర్వతాలు, క్యాతం వెంకట రమణ, పోల్సాని సంపత్ రావు, మచ్చుగిరి రాము, తంగెడ రాజేశ్వర రావు, ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, లక్ష్మణ్ యాదవ్, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులున్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్రవెల్లి ముత్యం రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోస పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్రవెల్లి ముత్యం రావు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు ఆరవై ఊర్లను శాసించే దొరకు కూత పెట్టు దూరంలో ఉండి, అర్థాకలికి చిరునామాగా ఉన్న చాకలి కులంలో పేదతనంలో ఉన్న దిశాలి ఐలమ్మ అగ్గి కణంలా లేచి, సంఘమై నిలవడం సాధారణ విషయం కాదని అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించడమే ఐలమ్మకు మనం ఇచ్చే నిజమైన



నివాళని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సీపల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, నాయకులు జిల్లాల ప్రశాంత్, ముదుంపల్లి శ్రావణ్, నవీన్ తదితరులున్నారు.

# ఇన్‌స్పైర్ అవార్డులకై 5 నామినేషన్లు విధి నమోదు చేయాలి

**- డిఈఓ డి.మాధవి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుంచి ఇన్‌స్పైర్ అవార్డులకై 5 నామినేషన్లు సత్వరమే విధిగా నమోదు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి తెలిపారు. ఇన్‌స్పైర్ అవార్డుల నమోదు ప్రక్రియపై మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిఇఓ మాట్లాడారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 15వ తేదీలోగా నాణ్యమైన సమాజహిత వినూత్న ఆవిష్కరణలతో ఈ నమోదు పూర్తి చేయాలని అన్నారు. నవన్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రవణ్ కుమార్, వీరేష్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు భౌతిక, జీవ శాస్త్ర జిల్లాల ఫోరంల ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టి.సంపత్ కుమార , జి.అంజన్ కుమార్,



ఎం.రమేష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సురేంద్ర ప్రసాద్, ఆర్.రాజేశ్వర్ రావు, ఎం.నరేష్, అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులున్నారు.

# నేత్రదాన పక్షోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు శ్రవణ్ కుమార్, వేణుగోపాల్‌లు పాల్గొని నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్‌ను విడుదల చేసి పలు ఆటోలకు స్టిక్కర్లను అంటించారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని, ఒక్కరి నేత్రదానం వలన ఇద్దరు అంధులకు చూపును అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, అశోక్, సాంబమూర్తి, వెంకటేశ్వర్లు, ప్రశాంత్ కుమార్, నరేందర్ రెడ్డి, నరేందర్, సుధీర్ రావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారని సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నారు. పట్టణంలోని స్థానిక గౌడ వీధిలోని వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన గోమాత పూజా కార్యక్రమంలో పుష్పలత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవును పూజించడం వలన అష్టైశ్వర్యాలు కలుగుతాయని, గోమాత సర్వదేవదేవతల స్వరూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని రేణుక, మంద మధురమ్మ, అంతటి రాజేశ్వరి, పోడేటి స్వప్న, మ్యాడగోని విజయ, కెక్కర్ల నందిని, గణేష్, క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు హాజరై మాట్లాడారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర శ్యాం, రజక సంఘం నాయకులు నిట్టూరి రాజేశం, నిట్టూరి మైసయ్య, నిట్టూరి అంజయ్య, తోటపల్లి సంతోష్, నిట్టూరి కృష్ణ, నిట్టూరి ఓదెలు, మైలారం మధురయ్య, నిట్టూరి ఆనంద్, కొత్తకొండ శ్రీనివాస్, నిట్టూరి దీపక్, శంకర్, శ్రీను, ప్రశాంత్, శ్రీనివాస్, శంకర్, హరీష్, మహేష్, యువకులు తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా శివలింగార్చన

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 5వ డివిజన్ రాజ్యలక్ష్మి కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణపతి మండపంలో గజాననుడికి ప్రత్యేక పూజలతో మహిళలు మంగళహారతులు పడుతున్నారు. మంగళవారం సిద్ది వినాయకుడి మండపంలో గౌరి, గణపతి ప్రత్యేక పూజలతోపాటు శివ లింగ ఆకృతి, సహస్ర శివలింగార్చన, పాలాభిషేకం, బిల్వ పత్రాలతో పెద్ద సంఖ్యలో మహిళలు, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూరగొండ రమేష్, కార్యదర్శి దబ్బెట శంకర్, ట్రెజరర్ గాదె సమ్మయ్య, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆత్మకూరు రమేష్, కాలనీవాసులు కొండ్ర శంకర్, సంగాని సాంబయ్య, కెపి.రాజ్ కుమార్, పుట్ట చంద్రమౌళి, కూర రాజేందర్, గడ్డె శ్రీనివాస్, కట్ట రాజయ్య, చిప్ప రవి, వేణు, శ్రీనివాస్ తదితరులున్నారు.

# చొప్పదండి వార్త

## మాతృబాషను కాపాడుకునే బాద్యత మనందరిది

**– రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్**

చొప్పదండి ప్రభాతవార్త: మాతృబాషను కాపాడుకునే నైతిక బాద్యత మనందరిపైన ఉందని తెలుగుబాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో తెలంగాణ బాషా దినోత్సవం సందర్బంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. కార్పోరేట్ సంస్థలలో అన్య బాషలకు ప్రాధాన్యతను ఇస్తున్నారని మాతృ బాషను బతికించుకోవాలని అన్నారు. నేటి నవీన నాగరికత యుగంలో తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడం స్పష్టంగా ప్రతి ఒక్కరికి రావాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం తెలుగుబాష అభ్యున్నతికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఆర్థిక వనరులను కేటాయించాలని కోరారు. దేశ బాషాలందు తెలుగు లెస్స అని అనాడే శ్రీ కృష్ణదేవరాయలు అన్నారని గుర్తు చేశారు.



కాళోజి జయంతి సందర్బంగా ప్రభుత్వం బాషా దినోత్సవాన్ని నిర్వహించడం హర్షనియమని అన్నారు. ఈ సందర్బంగా గురుకుల కళాశాలలో తెలుగు బోదిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, వైస్‌ప్రిన్సిపాల్ పద్మజ, ఆలివేలు, దీప్తి, పలువురు ఉపాధ్యాయునీలు విద్యార్థులు పాల్గోన్నారు.

## బదిలిపై వెళ్లిన గురుకుల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*చొప్పదండి ప్రభాతవార్త:*




చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలోని ఉపాధ్యాయ సిబ్బంది బదిలిపై వెళ్లగా ఆ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్, గురుకుల సిబ్బంది, పెరెంట్స్ కమిటి ఆద్వర్యంలో మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయులు సన్మాన గ్రహితలు మాట్లాడుతూ చొప్పదండి గురుకుల పాఠశాలలోని విద్యార్థులు క్రమశిక్షణకు మరుపేరుగా నిలిచారని తాము వేరే గురుకులాలల్లో పనిచేసిన చొప్పదండి గురుకులాన్ని మర్చిపోలేమని అన్నారు. ఇక్కడ విద్యబోధన చేసిన పనితీరుపై వారు సంతృప్తిని వ్యక్తం చేసి విద్యార్థులతో అనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, వైస్‌ప్రిన్సిపల్ పద్మజ, అలివేలు, దీప్తి, గురుకుల పెరెంట్స్ కమిటి ఛైర్మెన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి కొత్తూరి సుధాకర్, కోశాదికారి లంక అజయ్‌కుమార్, ఉపాధ్యాక్షులు విజయ, గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గోన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమే చేసిన సేవలను కొనియాడారు. ప్రతీ ఒక్కరు ఐలమ్మ స్పూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గూడెపు రవి, పట్టణ అధ్యక్షుడు చిన్నమైసన్నగారి నర్సయ్య, ఉపాధ్యక్షులు గూడెపు రాజ నర్సు, కోశాధికారి బాబు, మా స్వచ్ఛంద నిర్వాహకులు మల్లుగారి నర్సా గౌడ్, కాంగ్రెస్,బీజేపి మండల శాఖ అధ్యక్షులు మహ్మద్ హమీద్, గంట అశోక్, మాజీ ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహబూబ్ అలి, రజక సంఘం నాయకులు లచ్చయ్య, పర్శరాములు, అంజయ్య, అజయ్,రాములు, పోచయ్య, బూదయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సైనిక్ పాఠశాల సమస్యలను పరిష్కారిస్తానన్న ప్రిన్సిపాల్ సెక్రటరీ

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిదిలోని రుక్మాపూర్‌గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ సైనిక్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారిస్తానని ప్రిన్సిపాల్ సెక్రటరీ అలుగు వర్షిణి హామీ ఇచ్చినట్లు పెరెంట్స్ కమిటి ఛైర్మెన్ బూత్కురి శంకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని కార్యాలయంలో వారు ప్రిన్సిపాల్ సెక్రటరీని పెరెంట్స్ కమిటి ఆద్వర్యంలో కలిశారు. అనంతరం జోనల్ ఆఫీసర్ శుక్రునాయక్‌ను కలిశారు. ఈ సందర్బంగా సైనిక్ ప్రిన్సిపాల్‌తో ఫోన్‌లో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పెరెంట్స్ కమిటి ఛైర్మెన్ బూత్కురి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యలు కలిగిన, విద్యబోధన కుంటుపడిన పెరెంట్స్ కమిటి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెరెంట్స్ కమిటి సభ్యులు సదానందం, రాఘవ్, సంపత్, అంజయ్య, సంజీవ్, కిష్టయ్య, రఘు, దేవయ్య, తదితరులు పాల్గోన్నారు.

## వినాయక మండప నిర్వహకులు తగు జాగ్రత్తలు పాటించాలి

**– సిఐ ప్రకాష్‌గౌడ్**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిదిలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో తప్పనిసరిగా నిర్వహకులు తగు జాగ్రత్తలు పాటించాలని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ ఎస్సై అనూష తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్ అవరణలో మండప నిర్వాహకులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గోని మాట్లాడారు. వినాయక మండపాలకు దగ్గరలో విద్యుత్తు సరఫరా చేసే వైర్లు ఉంటాయని వర్షం పడుతున్నప్పుడు ఇనుప పైపులు మండపాలకు ఉంటే కరెంటు షాక్ కొట్టే అవకాశం ఉంటుందని దీనిపై ముందస్తు జగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపాలకు వచ్చే మహిళా భక్తులు వారివెంట చిన్న పిల్లలను తీసుకుని వస్తుంటారని వారిని రోడ్లపైకి ఎక్కకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం రోజు ఊరేగింపుగా వెళ్లే సమయంలో విద్యుత్తు వైర్లు తగిలే ప్రమాదం ఉంటుందని అన్నారు. దీనిపై మండప నిర్వహకులు ప్రత్యేక శ్రద్ద చూపాలని కోరారు. కాలువలు, చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చెపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వహకులు పాల్గోన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను మంగళవారం గౌడ సంఘం, మరియు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం, మరియు కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్‌లోని మహేష్‌కుమార్ గౌడ్ నివాసంలో మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో రాష్ట్ర గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కామారెడ్డి హన్మాండ్లు గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు బంగ్లా రాజుగౌడ్, కాంగ్రెస్ నాయకులు యెల్లె బాలకృష్ణ, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, సాయబుగారి లక్ష్మణ్‌గౌడ్, తాళ్ల బాలగౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఫలితాలు రాబట్టాలి

**–జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



పదిలో నూరు శాతం ఫలితాలు రాబట్టాలని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ ఉద్బోధించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోని ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల తరగతిని పరిశీలించి నూరు శాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఆయన వెంట జెండర్ ఈక్విటీ కో–ఆర్డినేటర్ పద్మజ, ప్రధానోపాధ్యాయులు రమా, బుస లక్ష్మణ్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాలకు లడ్డు ప్రసాద వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ గణేష్ మంటపాల వినాయకులకు మంగళవారం రాత్రి లడ్డు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గణనాథుని సేవలో తరించడానికి తన వంతుగా లడ్డు ప్రసాదాన్ని వితరణగా అందచేస్తున్నట్లు తెలిపారు. పలు మంటపాల నిర్వాహకులకు లడ్డు ప్రసాదాన్ని వితరణగా అందచేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, బీజేపీ



నాయకులు పత్తి స్వామి, కాంగ్రెస్ నాయకులు గౌరిశంకర్, దేశెట్టి రాజశేఖర్, గుడికాడి కుమార్, జంగం రాజులతో పాటు పలువురు నాయకులు, మంటపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరులో చేపలను వదిలి మత్స్యకారులను ఆదుకోవాలి

**వేములవాడ, ప్రభాతవార్త.**



మిడ్ మానేరులో చేప పిల్లలను వదిలి మత్స్యకారులను ఆదుకోవాలని బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు, వేములవాడ 20వ వార్డు కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు డిమాండ్ చేశారు. శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు జలాశయంలో గతంలో గత ప్రభుత్వం వర్షాకాలం ప్రారంభంలోనే మత్స్యకారుల జీవనోపాధి కోసం మిశ్రమ చేపల పెంపకం చేపట్టేదని, గత ప్రభుత్వం చేపల పెంపకం కోసం మిశ్రమ చేపల పెంపకం ద్వారా దాదాపు 30లక్షల చేప పిల్లలు ప్రతి సంవత్సరం మిడ్ మానేరు జలాశయంలో వదిలిందని, దీని ద్వారా మిడ్ మానేరులో ముం పునకు గురైన 13 గ్రామాలతో పాటు వేముల వాడ, సిరిసిల్ల మత్స్య కారులు గత ఐదు సంవత్స రాలుగా పూర్తి గా మిడ్ మానేరుపై ఆధారపడి చేపల వేట ద్వారా ఉపాధి పొందుతున్నారని, ఈ చేపల వేటలో దాదాపు 5వేల మంది మత్స్యకారులకు ఉపాధి కలుగుతుందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా పది నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ఈ మిడ్ మానేరులో చేపల పెంపకం చేపట్టకపోవడం చాలా బాధాకరమైన సంఘటనని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మిడ్ మానేరులో చేప పిల్లల పెంపకం చేపట్టి చేపల వేట ద్వారా ఉపాధి పొందుతున్న 13 గ్రామాలు, రెండు మున్సిపాలిటీల మత్స్యకారులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# స్వగ్రామంపై మమకారంతో... వైకుంఠ రథం వితరణ

**చందుర్తి, ప్రభాతవార్త.**



ఉన్న ఊరిపై మమకారంతో, తన కన్న తండ్రి స్మారకార్థం మూడు లక్షల రూపాయల విలువజేసే వైకుంఠ రథాన్ని గ్రామానికి వితరణగా ఇవ్వనున్నారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ మోతే రాములు తన తాత నర్సయ్య నాన్నమ్మ మోతే బుధవ్వ వారి కుమారులు మల్లయ్య, రాజయ్య, లచ్చయ్య, ఓదెలు, రాములు స్మారకార్థం మోతే రాములు గ్రామంలో మృతి చెందిన వారి అంత్యక్రియలు నిర్వహించేందుకు 3లక్షలతో వైకుంఠ రథాన్ని తయారు చేయించారు. ఈ రథాన్ని బుధవారం గ్రామ పంచాయతీకి అందజేయడం జరుగుతుందని ఎన్ఆర్ఐ మోతే రాములు తెలిపారు. ఎన్ఆర్ఐ మోతే రాములు ఇప్పటికే గ్రామానికి బాడీ ఫ్రీజర్, అంబులెన్స్ ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం, మహానీయుల విగ్రహాల ఏర్పాటు కోసం ఆర్థిక సహాయంతోపాటు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహాయ, సహకారాలు ఉంటాయని ఎన్ఆర్ఐ మోతే రాములు తెలిపారు.

# సిసి కెమరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

**- సిఐ వెంకటేశ్వర్లు**

**చందుర్తి, ప్రభాతవార్త.**



గ్రామాల్లో సిసి కెమరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ అవుతుందని చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సిసి కెమెరాలను అమర్చుకోవాలని ఆయన అన్నారు. ఒక్క సిసి కెమరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని సిఐ దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లను, ఎఎస్ఐ బాపును గౌడ సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 24వ రోజు నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో 24వ రోజు మంగళవారం నిరసన తెలిపారు. 010 పద్దు ద్వారా ప్రతి నెల వేతనాలు ఒకటవ తేదీ నాడు చెల్లించాలని, ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ చేయాలని, హెల్త్ కార్డ్స్, కంపేనినేట్ అపాయింట్మెంట్స్ ఇవ్వాలని నిరసన తెలిపారు. స్కూల్‌లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ సిబ్బందికి మే, జూన్, జులై 2024, అవర్లీ బేస్డ్ టీచర్స్‌కు జూన్, జులై 2024 వేనాలు అందడం లేదని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేష్, ఎ.చంద్రశేఖర్, కె.బాలరాజు, జి.అంజయ్య, ఎన్.శోబారాణి, ఎ.రేణుక, ఎ.జ్యోతి, వై.సరిత, ఎన్.ప్రభాకర్, ఎ.శివ కుమార్ రెడ్డి, ఎస్.కవిత, కె.సత్యనారాయణ, పి.నరేందర్ రెడ్డి, జి.జిశ, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# పోగొట్టుకున్న సొమ్ము అప్పగింత

**- నిజాయితీ చాటుకున్న యువకుడు**

**చందుర్తి, ప్రభాతవార్త.**



మెట్‌పల్లి పట్టణానికి చెందిన బాస నగేష్ అనే కిరాణ వ్యాపారి సిరిసిల్ల నుంచి మెట్‌పల్లి వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతూ ఉండగా, చందుర్తి మండల కేంద్రానికి సమీపంలో దాదాపు పది వేల రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ పర్సు పోగొట్టుకున్నాడు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన రేణుక హోటల్ యాజమాని బుర్ర రాజుకు ప్రధాన రోడ్డుపై పర్సు దొరకగా, ఆధార్ కార్డు ఆధారంగా నగేష్‌కు ఫోన్ చేయగా, అట్టి పర్సు నగదు సొమ్మును మంగళవారం అప్పగించారు. తాను పోగొట్టుకున్న సొమ్మును తిరిగి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసి నగేష్ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా సొమ్మును అప్పగించిన రాజును మండల ప్రజల అభినందించారు.

# పెగడపల్లి తహసీల్దార్‌గా రవీందర్

**పెగడపల్లి- ప్రభాతవార్త :**



పెగడపల్లి మండల తహసీల్దార్‌గా రవీంధర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీపై మెట్‌పల్లి వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీంధర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్ర పటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ మాట్లాడూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయ ఈవో

**వేములవాడ, ప్రభాతవార్త.**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయ ఈవో, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎ.భాస్కర్ రావు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణ మండపంలో ఈవో దంపతులకు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు ఈఓకు శాలువా కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆలయ ఏఈవోలు గజేవెల్లి రమేష్‌బాబు, శ్రవణ్‌లతోపాటుగా విప్ పిఎ గోలి శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఎడ్ల శివ ఉన్నారు.

## రేషన్ డీలర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని 5వ ఇంక్లయిన్‌లోని రేషన్ షాప్ డీలర్ శివరాత్రి సురేష్‌పై దాడికి పాల్పడ్డ కొత్తపల్లి శివచరణ్‌పై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఎ.ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి 7.30గంటల ప్రాంతంలో కొత్తపల్లి శివ చరణ అనే వ్యక్తి తనకు వద్దకు వచ్చి ఒకటిన్నర క్వింటాళ్ల బియ్యం కావాలని అడిగాడని, తన వద్ద అంత బియ్యం లేవని తెలియజేయగా, తాను విలేఖరినంటూ షాపులోకి అక్రమంగా ప్రవేశించి బియ్యం సరఫరా చేసి మిషన్‌ను ధ్వంసం చేసి 25వేల రూపాయల వరకు నష్టం చేశాడని, అంతేగాకుండా తనపై దాడి చేసి బియ్యం ఇవ్వకపోతే చంపుతానని బెదిరించి వెళ్లాడని, ఈ మేరకు సురేష్ ఇచ్చిన ఫిర్యాదుతో శివ చరణ్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.

# 25 రకాల నైవేద్యాలతో వినాయకునికి నివేదన

**- గాంధీచౌక్‌లో మహిళా భక్తుల ప్రత్యేక పూజలు**

మంథని - ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మంగళవారం నాల్గవరోజు మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహిళలలు 25రకాల నైవైద్యాలతో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో గాంధీచౌక్ మహిళా భక్తులు కొమురవెల్లి కృష్ణవేణి, గుడిమల్ల సునీత, కొమురోజు రమ్య, కొమురోజు హరిత, కొమురోజు రమ, కొంతం సుకన్య, మారాల మౌనిక, సిరిపురం సరిత, రావికంటి స్వరూప, స్వప్న, పెండ్యాల అనిత, శీలం లావణ్య, గట్ల శ్రీదేవి, కొమురోజు శ్రావణి, కొమురోజు స్వాతి, వడ్లకొండ జ్యోతి, రేపాల కరుణ, రాచర్ల తిరుమల, లక్ష్మీతో పాటు పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా 25 రకాల నైవేద్యాలతో మహిళలు ఏర్పాటు చేసిన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.



# రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదని సిపిఎం నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని ప్రజలందరూ అందిపుచుకోచకోవాలని, ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాన విలీన దినోత్సవాన్ని విమోచన దినోత్సవంగా జరపటం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోడం రమణ, నాయకులు అన్నల్దాస్ గణేష్, కూచన శంకర్, కోడం వేణు, నర్సయ్య, రాజేశం, కనకయ్య తదితరులున్నారు.

# మంథని వార్త

# రుణామాఫీ కాని రైతుల రుణమాఫీ అందజేయాలి

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫి కొన్ని సాంకేతి కారణాలతో నిలిచిపోయిన రైతుల లిస్టును గ్రామాల వారిగా సేకిరించి రాష్ట్ర ఐటీ మం త్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బ్యాంకు అధికారులతో, వ్యవసాయ అధికారులతో మంగళవారం చర్చించి వారికి రుణమాపి జరిగే విధంగా కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. మంథని ప్రాంతంలోని రుణమాఫి కాని రైతుల వివరాలు గ్రామాల వారిగా సేకరించి వాటిని అధికారుల దృష్టికి, బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే రుణమాఫి కాని రైతులకు రుణమాఫి అందేలా మంత్రి శ్రీధర్‌బాబు ద్వార చర్యలు తీసుకుంటున్నామని సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు అర్థం సదానందం యాదవ్, నాయకులు నాంపల్లి సతీష , తోకల మల్లేశ్, దండిగ సమ్మయ్య, నాగుల రాజయ్య, పర్శవేన మోహన్‌యాదవ్, జనగామ సదవలి, రాధారపు నితీష తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే కరీంనగర్ జిల్లా సహకార సంఘం ముందంజ

**ఊటూర్ సంఘం టాప్ టెన్‌లో నాలుగో స్థానం**

**కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

మానకొండూర్, ప్రభాతవార్త :



రైతులకు సేవలు అందించడంలో దేశంలోనే కరీంనగర్ జిల్లా సహకార సంఘం ముందంజలో ఉందని కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిటైల్ అవుట్‌లెట్ పెట్రోల్‌పంపు(లక్ష్మీపూర్), 2000మెట్రిక్ టన్నుల గోదాం(ఊటూర్)లో ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, డీసీఓ రామానుజులచారితో కలిసి ప్రారింభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కేడీసీసీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సేవలందించడంలో టాప్ టెన్ సహకార సంఘాలలో ఊటూరు సహకార సంఘం నాలుగో స్థానంలో ఉందన్నారు. దేశంలో సహకార సంఘాల సేలను గుర్తించి బీజేపీ ప్రభుత్వం మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కన్స్యూమర్ పెట్రోల్‌పంపులను రిటైల్ అవుట్లెట్ పెట్రోల్‌పంపులుగా ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 42కన్స్యూమర్ పెట్రోల్ పంపులు రిటైల్ అవుట్లెట్ పెట్రోల్ పంపులుగా పున: ప్రారంభం అయ్యాయన్నారు. దేశవ్యాప్తంగా సహకార వ్యవస్థను పటిష్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకార కోటా కింద ఋణాలు మంజూరు చేస్తుందన్నారు. నిరుద్యోగులు, వికాలాంగులు, ఇతరలు గ్యాస్ ఏజెన్సీ, పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. ఇదే కేటగిరిలో వేములవాడలో మొట్టమొదటి పంపు ప్రారంభం కానుందన్నారు. రాబోవు కాలంలో సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర సహకార మంత్రిత్వశాఖ అనేక కార్యక్రమాలను చేపటనుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటగా తెలంగాణలో సహకార సంఘాలు కంప్యూటరీకరణ, ఉద్యోగ భద్రత హెచ్‌ఆర్సీ పాలసీ తీసువచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా సహకార వ్యవస్థ ఒకే విధానంలో నడవడానికి తెలంగాణ మాదిరిగా దేశవ్యాప్తంగా విస్తరింప చేయడానికి సహకార మంత్రిత్వశాఖ ప్రయత్నం చేస్తుందన్నారు. సంఘం అంటే ఎరువులు విత్తనాలే కాకుండా సంఘం సభ్యునికి వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల అవసరాలను తీర్చడానికి సహకార సంఘం సభ్యునికి వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల అవసరాలను తీర్చడానికి సహకార సంఘాలు కృషి చేస్తున్నామన్నారు. పంట ఋణాలే కాకుండా ఇతర బ్యాంకుల మాదిరిగా సంఘం బ్యాంకు ద్వారా అన్ని రకాల ఋణాలను అందించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతులకు అన్ని అవసరాలను తీరుస్తూ సేవలందిస్తున్న ఊటూర్ సొసైటీ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, గట్టుదుద్దెనపల్లి సొసైటీ చైర్మన్ అనభేరి రాధాకిషన్‌రావు, వేములవాడ సొసైటీ చైర్మన్ తిరుపతి, నోడల్ ఆఫీసర్ రాజమౌళి, వైస్‌చైర్మన్ ఎడ్ల సతీష్‌కుమార్, డైరెక్టర్లు కంకణాల నరసింహారెడ్డి, ఎర్ర మల్లయ్య, జానత లక్ష్మిఓదయ్య, నల్లగాసె కొమరమ్మ, సీఈవో ఎడ్ల స్వామిరెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల కొండాల్‌రెడ్డి, సంఘం సభ్యులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**- టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త.



సాధారణ బదిలీ అయిన ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వాలంటీర్స్‌ను నియమించి సబ్ స్టూట్ లేని కారణంగా రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. ముత్తారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే మూడు డిఎలు మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు సంబంధించి వివిధ రకాల బిల్లులు వెంటనే ఇవ్వాలని, పిఆర్‌సిని వెంటనే అమలు చేసి ప్రభుత్వం తమ అంకిత భావాన్ని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ముదుగంటి సతీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ములుకల్ల రాజేశ్వర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రమణా రెడ్డి తదితరులున్నారు.

# వరి పంటపై అటవీ పందుల దాడి

**-పరిహారం అందించాలనీ బాధిత రైతుల వేడుకోలు**

కోనరావుపేట,ప్రభాతవార్త:

వరి పంట పై అటవీ పందులు దాడి చేసి,పంటనంతా నాశనం చేశాయి. కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామానికి చెందిన విజయ్‌కుమార్, వేషమొండయ్య,బోనాల నారాయణలకు చెందిన వరి పంటల పై అటవీ పందులు దాడి చేశాయి. దాడిలో ఐదు ఎకరాల వరకు నష్టం వాటిలిందని బాధిత రైతులు చెబుతున్నారు. మరో కొద్ది రోజుల్లో పంట చేతికి అందివస్తదనే ఆశతో ఉన్న తమకు పందుల దాడిలో పంట నష్టపోయమని బాధిత రైతులు ఆవేదన చెందారు. నష్టపోయిన తమకు పరిహారం అందించి,ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతుమన్నారు.



# ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... చాకలి ఐలమ్మ అనేక ఇబ్బందులను ఎదుర్కొని వాటిని లెక్క చేయకుండా పేద ప్రజల కోసం ఉద్యమాలు చేశారన్నారు. ఆమె త్యాగాలు మరవలేనివని అన్నారు. ఆమె చూపిన మార్గాన్ని నేటి యువకులు ఆచరించి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని అన్నారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతిక చాకలి ఐలమ్మ అని అన్నారు. ఒక మహిళగా వీరనారిగా మహిళ లోకానికి స్ఫూర్తి ప్రధాతగా చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలని, వారి జీవితం పోరాట పటిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, వారి ఆశయ సాధనలో మనమంతా ముందుకు వెళ్ళామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మండల నాయకులు ఆవుల రాములు, అనుముల రవి, పెంతల మల్లయ్య, పూదరి లింగయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి

- నివాళులు అర్పించిన రజక సంఘం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రలోని మండల రజక సంఘం ఆధ్వర్యంలో దోపిడి, అణచివేత పై పోరాటంలో అగ్రగామిగా నిలిచిన చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....

చాకలి ఐలమ్మ తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి ప్రధాత అని జయంతి, వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనలో మనం పాలు పంచుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఒక మహిళగా వీరనారిగా మహిళ లోకానికి స్ఫూర్తి ప్రధాతగా చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలిని వారి జీవితం పోరాట పటిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం అని వారి ఆశయ సాధనలో మనమంతా ముందుకు వెళ్ళామని అన్నారు. మహిళలు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించి నింగిలో సగం ఆకాశంలో సగం అన్నింటిలో సగం అని చెప్పడమే కాదు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం కార్యదర్శి కొడపాక రవీందర్, డివిజన్ కార్యదర్శి వైనాల సాంబయ్య, మండల అధ్యక్షులు విజయ, మండలం కార్యదర్శి కొలిపాక శంకర్, రావుల కొమురయ్య, ముప్పు కొమురెల్లి, ఆవునూరి చంద్రమౌళి, వైనాల సుభాష్, ఆవునూరి మహేందర్, ఆవునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత

గంభీరావుపేట, ప్రభాత వార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు



చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తాడూరి సంపత్‌కుమార్ ప్రగతి భవన్ మైదానంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రగతిభవన్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సంపత్‌కుమార్ సీఎంను కలువగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపికయిన సందర్భంగా వారిని సీఎం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ సెక్రటరీ బుర్ర వెంకటేశం సైతం వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శిగా కందుల సదాశివు నియామకం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కందుల సదాశివు ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూన్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కందుల సదాశివ్ మాట్లాడుతూ.... నా మీద నమ్మకంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమించి నాకు ఇంత బాధ్యత అప్పజెప్పినందుకు నా వంతుగా ఉద్యమకారుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని, గతంలో 2001 నుండి మలిదశ తెలంగాణ ఉద్యమంలో 2014 రాష్ట్రం ఏర్పడిఏ వరకు తన వంతుగా పోరాడినట్లు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా నా నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

సారంగాపూర్,ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన తేలు చంద్రయ్య పెద్ద కుమారుడు తేలు సాయి(21) జీవితంపై విరక్తి చెంది 04.09.2024 నాడు గడ్డిమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల,కరీంనగర్,సికింద్రాబాద్‌లో గల పలు ఆసుపత్రులకు తరలించగా సోమవారం రాత్రి కరీంనగర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి తండ్రి చంద్రయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## యువత కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 35 సంవత్సరాలు ఉన్న యువత కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోని పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు అన్నారు. మంగళవారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సాగుతుంతన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో విభజించు పాలించు అనే కోణంలో మతాల మధ్య విద్వేషాలు పెంచే విధంగా పాలన చేస్తుందని యువత రాజకీయాల్లోకి వచ్చి బిజెపి ప్రభుత్వంపై పోరాం చేస్తున్న రాహుల్ గాంధీకి యువత మద్దతు ఇవ్వవలసిన సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదాన కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని 1వ వార్డులోని మసీద్ గడ్డ సమీపంలోని వినాయక విగ్రహ ప్రతిష్టాపన స్థలంలో నల్లగొండ ప్రవళిక వినయ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, ప్రవళిక వినయ్ చేసిన ప్రత్యేక పూజలతో కార్యక్రమం ప్రారంభించారు. గణేశుడికి నైవేద్యం, పువ్వులు, పండ్లు సమర్పించారు. గణేశుడి ఆశీస్సులు కలగాలని భక్తులు ప్రార్థిస్తూ అందరికి సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తి పాటలు, సంగీతం నేపథ్యంలో పండుగ వాతావరణం నెలకొంది. పాల్గొన్న వారందరికి ప్రసాద వితరణతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో భాగవత సప్తాహం ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త :



భాధ్రపదం మాసం సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం,స్థానిక శారద మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భాగవత సప్తాహ కార్యక్రమాన్ని ప్రారంభించారు.బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ నేతృత్వంలో 9 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం వేళలో దేవస్థానం అధికారులు,అర్చకులు భరత్ శర్మ ఇంటికి వెళ్లి మంగళ వాయిద్యాలతో దేవస్థానానికి ఆహ్వానించారు.అనంతరం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరసేన యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవ మహా అన్నదాన కార్యక్రమం

భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండల మన్నెగూడెం గ్రామంలో వీరసేన యూత్ వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మొదటగా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పిల్లలతో పాటు గ్రామంలోని వారికి అన్నదాన చేయడం జరిగింది.అనంతరం వీరసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మిత్రుడైన కాయితి రాజేష్ ముంబై నుండి అన్నదానానికి అయ్యే ఖర్చు మొత్తం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని,అన్నదానానికి సహకరించిన రాజేష్‌కు యూత్‌సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ నేత హఠాన్మరణం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు జగిత్యాల పట్టణంలోని 16వ వార్డుకు చెందిన చంద్ర పలుక పద్మభూషణ్(53) ఆకస్మికంగా మృతి చెందాడు.గత రెండు రోజుల క్రితం పద్మభూషణ్ గుండె పోటుకు గురి కాగా,చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు.ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.పద్మభూషణ్ మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో భాగంగా జెఏసి ఇచ్చిన ప్రతి పిలుపులో పాటు పంచుకుని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారు.పద్మభూషణ్ ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,పట్టణంలోని ప్రముఖులు,సన్నిహితులు అనేకమంది పెద్దఎత్తున వారి నివాసానికి చేరుకొని సంతాపం వెలిబుచ్చి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పలువురు నాయకులు పద్మభూషణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.చంద్రపలుక పద్మభూషణ్‌కు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## చిట్యాల ఐలమ్మ ఆశయాలు నేరవేరుస్తాం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్థంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి సబ్బండ వర్గాల అత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతీక.అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి,తెలంగాణ తెగువను,పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిచెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఐలమ్మ ఆశయాలు నెరవేరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు. రజక సంఘ అధ్యక్షులు కలకోట సత్యం,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం,నల్ల సతీష్‌రెడ్డి,కచ్చు కొమురయ్య,కట్ట లక్ష్మణ్,ఎలేటి లింగారెడ్డి,నేరెళ్ల మహేష్,గంగాధర నరేష్,విజయ్,రాములు, గంగాధర్‌గౌడ్,కట్ట మహేష్, చెవులమద్ది హన్మండ్లు,తాడూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైనా విద్యతోపాటు వసతులు కల్పించాలి





**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- మరిమడ్ల ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యాలయం కలెక్టర్ తనిఖీ**

**కోనరావుపేట,ప్రభాతవార్త** విద్యార్థులకు మెరుగైనా విద్యతో పాటుతో పాటు అన్ని వసతులు కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య ఆశ్రమ విద్యాలయాన్ని ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు,విద్యార్థులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోనే జిల్లాను ఫలితాల్లో మొదటి స్థానంలో నిలపలన్నారు.విద్యార్థులు లక్ష్యంతో విద్యభ్యాసం కొనసాగించాలనీ, అప్పుడే ఉన్నతస్థానంలో నిలుస్తారని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన,పౌష్టికాహారం అందించాలనీ,ఏమైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.అనంతరం ఉపాధ్యాయులు బోధించే సరళని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా వంటశాలను పరిశీలించి,సిబ్బందికి పలు సూచనలు,ఆదేశాలు చేశారు. విద్యార్థులకు టాయిలెట్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకరావడంతో రెండు టాయిలెట్లు వెంటనే మంజూరు చేసి,వెంటనే పనులు ప్రారంభించి,పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలనీ ఎంపీడీవో శ్రీనివాసమూర్తిని ఆదేశించారు. విద్యాలయం వరకు సరిగ్గా రోడ్డు లేదని దృష్టికి రావడంతో ప్రతిపాదనలు సిద్ధం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీవో, విద్యాలయం ఆధ్యాపకులు,ఉపాధ్యాయులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారిణి వీర వనిత చాకలి ఐలమ్మ

**సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ వీర వనతి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్బంగా జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత,చిట్యాల (చాకలి) ఐలమ్మ అని కొనియాడారు.బహుజన ఆత్మ గౌరవానికి ఆమె ప్రతీక అని,నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్పూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు.భూమి కోసం,భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం,తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్పూర్తి,కృషి గురించి కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి,వర్ధంతి రోజులను నిర్వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు,కలెక్టరేట్ ఏవో హన్మంతరావు,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా,జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను సమీకృత కార్యాలయంలో బీసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఉద్యమ పోరాట సూర్పిరాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, వేములవాడ అర్డివో రాజేశ్వర్, సిరిసిల్ల అర్డివో రమేష్, బీసి సంక్షేమ శాఖ అధికారి రాజమనోహర్, జిల్లా అధికారులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్ని మతాల ప్రజలు ఐక్యతతో సామరస్యంగా పండుగలు జరుపుకోవాలి

**- రాత్రింభవళ్లు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసులు**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- పెద్దపల్లిలో వినాయక మండపాలను సందర్శించిన సిపి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రుత్స వాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వహకులు నిబంధనలు పాటించాలని, అన్ని మతాల ప్రజలు ఐక్యతతో సామరస్యంగా పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సోమవారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో హోంగార్డు స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు వినాయక చవితి రోజు నుంచి నిమజ్జనం శోభ యాత్ర రోజు చివరి విగ్రహం నిమజ్జనం చేసి అందరూ క్షేమంగా ఇంటికి వెళ్లే వరకు రాత్రింభవళ్లు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తదితరులున్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ వీర వనిత చిట్యాల(చాకలి) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐలమ్మ భూ పోరాటం ద్వారా ఎంతో మంది భూమిలేని పేదలకు భూమి పంపకాలు జరిగాయని గుర్తు చేశారు. మహిళ ధైర్య సాహసాలకు ఐలమ్మ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణన, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల వాటధనంలో.. 38శాతం కార్మికులకు తక్షణమే చెల్లించాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సంస్థ గత సంవత్సరం ఆర్జించిన లాభాల నుండి 38శాతం లాభాల నిధుల వాటాను తక్షణం ప్రకటించి, ఈ నెల చివరి లోపు కార్మికులకు చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ మంగళవారం సాయంత్రం విలేకరులకు పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఒప్పంద కార్మికులకు లాభాల వాటాధనం చెల్లించాలని, సికాస నేత ప్రభాత్ తన లేఖలో డిమాండ్ చేసారు. సంస్థలో అతి తక్కువ వేతనాలతో సింగరేణి యాజమాన్యంలో శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులకు ఎలాంటి కనీస ప్రాథమిక హక్కులు పొందకుండా ఎక్కువ పనిగంటలు పని చేస్తున్నారని, సింగరేణి కంపెనీ ఆర్జిస్తున్న లాభాలలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు తమ రక్తాన్ని, తమ ప్రాణాలను సంస్థకు అర్పిస్తున్నారని, గత పాలకులు కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి న్యాయం చేయకుండా వారికి లాభాల వాటాను ఇవ్వకుండా రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఒప్పంద కార్మికులే లేరని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేయడంతో కోల్‌బెల్ట్ ఏరియా కార్మికులు, అక్కడి ప్రజలు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ తన లేఖలో వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలకులు కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ప్రధానమైన అవసరాలు ప్రతి కార్మికునికి సొంతింటి పథకం, ఇన్‌కంటాక్స్, పెర్క్స్ అలెవెన్స్‌లపై రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం చెల్లించడం కార్మికుల పేర్లుమార్పు సింగరేణి అండర్ గ్రౌండ్ కొత్త గనులను తవ్వి, కొత్త ఉద్యోగాలకు అవకాశం కల్పించడం, కా ంట్రాక్ట్, ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ తన లేఖలో డిమాండ్ చేసారు. సింగరేణి సంస్థలో ఐదు జాతీయ సంఘాల నాయకులు కేవలం పైరవీలకు అలవాటు పడి, కాం ట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సమస్యలను వారి దయనందిన జీవితాలను చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్నారని, మేనేజ్‌మెంట్‌కు సహకరిస్తున్నారని ప్రభాత్ తన లేఖలో అరోపించారు. ప్రధానంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రతినిధ్య సర్కార్ సంఘం ఐఎన్‌టియుసి నాయకుల విద్రోహ ఫలితంగా పర్మినెంట్ కార్మికులతో పాటు కాం ట్రాక్ట్ కార్మికులు ఆశించిన ఫలితాలను న్యాయమైన హక్కులను వారు పొందలేక పోతున్నారని ప్రభాత్ తన లేఖలో పేర్కొన్నారు. పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పటికైన సంఘటితమై విప్లవ కార్మిక మిలిటెన్సిని బలోపేతం చేసుకుంటూ సర్వ సమస్యల పరిష్కారం మెరుగైన జీవితాలు కార్మికుల స్వేచ్ఛ కోసం పోరాడితే పోయేది ఏమిలేదు అని.. ఆకలి.. ధరిద్రం.. బానిస సంకెళ్లు తప్ప అనే స్పూర్తితో తెగించి పోరాడాలని సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ తన లేఖలో పిలుపునిచ్చారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తేది : 10-09-2024

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామీణ ప్రాంత యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. చందుర్తి మండలం కొత్తపేట, సనుగుల గ్రామాల యువతకు మంగళవారం రాత్రి స్పోర్ట్స్ కిట్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అందరూ ఐక్యతగా ఉండాలని, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని అన ఆనరు. యువతచెడు మార్గాల వైపు మరలకుండా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులకు సంబంధించిన సమాచారముంటే పోలీసులకు అందించాలన్నారు. గ్రామాల నుంచి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లే వారు నకిలీ ఏజంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని అన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకునేందుకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని అన్నారు. కొత్తపేట గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న వివిధ సమస్యలపై ఎస్పీ దృష్టికి తీసుకు రాగా తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, రుద్రంగి ఎస్ఐ అశోక్, చందుర్తి ఎఎస్ఐ బాపు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలున్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. జూన్ త్రైమాసిక సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు జూన్ 30 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ మంగళవారం బ్యాంకు అధికారులు,సంబంధిత ఎజెన్సీ సంస్థలతో డిసిసి,డిఎల్‌ఆర్సీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలో జూన్ త్రైమాసికంలో వ్యవసాయ రుణాలు 868 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి మూడవ విడతలో 1290 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. అలాగే సూక్ష్మ చిన్న,మధ్య తరహా రుణాల కింద 241 కోట్లు మంజూరు చేశారు. పిఎంఎఫ్ఎంఇ కింద ఇప్పటికీ 328 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. స్వశక్తి సంఘాలకు 242 కోట్లు,పట్టణ ప్రాంత సంఘాలకు 23 కోట్లు అందించామని అన్నారు. సరైన తాజా వివరాలు లేకుండా బ్యాంకు అధికారులైన ప్రభుత్వ శాఖల అధికారులైన సమీక్ష సమావేశానికి రావొద్దని సున్నితంగా మందలించారు. జిల్లాలో ప్రైవేట్ బ్యాంకులు అన్ని స్కీంలలోఆశించిన స్థాయిలో పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంకుమార్,యూనియన్ బ్యాంక్ఆఫ్ ఇండియా రిజినల్ హెడ్అరుణ్ సబిత,నాబార్డు డిడిఎం దిలీఫ్ చంద్ర,ఆర్బీఐ ఎల్‌డివె రెహమాన్,డిఎవో వాణి,డిఆర్డీవో రఘువరన్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్‌తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు,సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటుచేసి తొమ్మిది రోజులపాటు పూజలు జరిపి, అనంతరం చెరువులో వినాయక నిమజ్జనంకు సంబంధించి కనీస నిబంధనలు పాటించాలని చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సీఐ కే స్వామి మండపాల నిర్వాహకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, డీజేలకు పర్మిషన్ లేదని, పోలీస్ సూచనలు ఎవరు ఉల్లంఘించినా వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఎస్సై బండి రాజేష్ మాట్లాడుతూ గ్రామాల్లో మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా శ్రద్ధ చూపాలని, నవరాత్రులు సజావుగా సాగుటకు పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదే అని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పదిహేడు గ్రామాలకు చెందిన వినాయక విగ్రహాలను ప్రతిష్టింపజేసిన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షులుగా ఎల్లయ్య గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో గౌడ సంఘం గ్రామ కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా అధ్యక్షులుగా వీరగోని ఎల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా వీరగోని పెద్ద రవి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా వీరగోని శివ ప్రసాద్ గౌడ్, మల్యాల రమేష్ గౌడ్, పోతుగంటి సంపత్ గౌడ్, ఆరెల్లి రాజయ్య గౌడ్, కుమారస్వామి గౌడ్, రాపర్తి తిరుపతి, ముంజల రవి లు ఎన్నిక కాగా వారిని గౌడ సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికలకు కృషి చేసిన గౌడ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గౌడ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## వినాయకుడికి 108 ప్రసాదాలతో నైవేద్యం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



గణపతి నవరాత్రులు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. హిందూ సనాతన ధర్మంలో వినాయకుడిని ఉండ్రాళ్ల ప్రియుడని, నైవేద్య ప్రియుడని చెబుతూ ఉంటారు. అందుకే ఏడాదికి ఓసారి వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లో స్వామివారి ప్రసాదానికి ఏ లోటు లేకుండా చూసుకుంటారు భక్తులు. స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్ళ పాయసంతో పాటు వివిధ రకాలైన ఫలాలు సమర్పించి ఆరాధిస్తారు. 108 రకాల వంటకాలను ప్రసాదంగా సమర్పించడం వినాయకుడికి ఎలా ఉందో తెలియదు కానీ అన్ని రకాల వంటకాలను చూసిన వారిలో నోరూరకుండా ఉన్నవారు లేరు అంటే మాత్రం అతిశయోక్తి కాదు. కాగా జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం వినాయకుడికి ప్రసాదాలతో ముంచెత్తారు కాలనీవాసులు. ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా 108 రకాల ప్రసాదాలను సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. తోట వెంకన్న, రంగు ప్రశాంత్, నెల్ల కుమార్, మాదవరెడ్డి, దిద్ది చరణ్, గిరి, రాజేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, వినాయక కమిటి వారు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన జిల్లా పిఆర్టీయు టిఎస్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పిఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోయినిపల్లి ఆనంద్‌రావు,ప్రధాన కార్యదర్శిగా యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలువగా శుభాకాంక్షలు తెలిపి.అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి,ఉపాధ్యాక్షులు, సత్యనారాయణరెడ్డి,శ్రీనివాస్‌శ్రీధేవి,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మీ భద్రత... మా బాధ్యత

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మీ భద్రత... మా బాధ్యత అని షీ టీం ఇన్‌చార్జి ఎఎస్ఐ మల్లన్న అన్నారు. పెద్దపల్లి రంగంపల్లిలోని మైనారిటీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీటీం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700 నెంబర్‌కు తెలపాలని అన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ టీం సిబ్బంది స్నేహలత, సురేష్‌తోపాటు భరోసా టీం వారు, డిహెచ్ఇడబ్ల్యూ టీమ్ వారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో రెడ్డి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా ఆలూరి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా ముత్తంగి ప్రతాప రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్తంగి హనుమంత రెడ్డి, క్యాషియర్‌గా యేళ్ల మోహన్ రెడ్డిలు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, సత్తు రాం రెడ్డి, కూర శంకర్ రెడ్డి, ముత్తంగి సత్తి రెడ్డి, ముత్తంగి మధురెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు తదితరులున్నారు.

## నిమజ్జనం రోజు డీజేలకు అనుమతి లేదు

### - జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీదర్

ఎలిగేడు,ప్రభాతవార్త : వినాయక నవరాత్రి ఉత్సవాల నిమజ్జనం రోజు మండపాల వద్ద ఊరేగింపులకు డీజేలకు ఎలాంఇ అనుమతి లేదని జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్ అన్నారు. మంగళవారం ఎలిగేడులోని మధిర ఫంక్షన్ హాల్‌లో వినాయక మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండపాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం రోజు రాత్రి సమయం కాకుండా వీలైనంతవరకు ముందుగా నిమజ్జనం అయ్యేలా నిర్వాహకులు చూడాలని సూచించారు. చెరువులు,కుంటల వద్దకు చిన్న పిల్లలకు అనుమతి లేదని ఎవరు అలాంటి సాహసం చేయవద్దన్నారు.

## నకిలీ విలేకరిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గోదావరిఖని విఠల్ నగర్ రేషన్ దుకాణం డీలర్ శివరాత్రి సురేష్‌పై దాడి చేసిన నకిలీ విలేకరి కొత్తపల్లి శివ చరణ్‌పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మద్దెల నర్సయ్య కోరారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీలర్ సురేష్ షోమవారం బియ్యం పంపిణీ చేస్తున్న సమయంలో శివచరణ్ అనే నకిలీ విలేకరి బెదిరించి, దాడి చేయడంతోపాటు డివైజర్ యంత్రాన్ని ధ్వంసం చేశాడని వాపోయారు. డీలర్‌పై అకారణంగా దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీలర్లు రాజు, రాజమౌళి, మండల అధ్యక్షుడు ఎలబోతారం శంకర్, ప్రధాన కార్యదర్శి గాండ్ల రవి కుమార్, రంగు అభిలాష్, సారయ్య, కిషన్ రెడ్డి, రాజమౌళి, ప్రకాష్ రెడ్డి, హన్వి రెడ్డి తదితరులున్నారు.

# ఆలస్యం వల్లనే గుర్తింపు పత్రం జారీలో జాప్యం

**- అవగాహన రాహిత్యంతోనే ఎఐటియుసిపై కొన్ని కార్మిక సంఘాల విమర్శలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆలస్యం వల్ల గుర్తింపు పత్రం ఎఐటియుసికి ఇవ్వడంలో జాప్యం జరిగిందని, గుర్తింపు పత్రం హోదా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన ఎనిమిది నెలల తరువాత యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంతో సోమవారం హైదరాబాద్ సింగరేని భవన్‌లో జరిగిన సమావేశంలో ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబ శివ రావు, అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లకు గుర్తింపు పత్రాన్ని కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ డి.శ్రీనివాసులు, సింగరేని సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎనిమిది నెలలు ఆలస్యం వల్ల కొన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసిపై అవగాహన లేని విధంగా విమర్శలు చేయడం విడ్డూరమిన అన్నారు. ఆలస్యం అయిన రెండు సంవత్సరాల కాలపరిమితి ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, స్వంత ఇంటి పథకం అమలు, మారు పేర్లు తదితర సమస్యలపై మాట్లాడి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.ఎ.గౌస్, ఎం.చక్రపాణి, సిర్ర మల్లికార్జున్, రామగిరి అంకుల్, పెరుమాండ్ల రమేష్ గౌడ్, కెక్కర్ల శ్రీకాంత్, నంది నరేష్, ఊరడి అంజయ్య, పెర్క రమేష్, మహంకాళి ప్రసాద్, కన్నం లక్ష్మినారాయణ, బుర్ర భాస్కర్, తాళ్లపల్లి మల్లయ్య తదితరులున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకోని హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... చాకలి ఐలమ్మ తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి ప్రధాత అని జయంతి, వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనలో మనం పాలు పంచుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఒక మహిళగా వీరనారిగా మహిళ లోకానికి స్ఫూర్తి ప్రధాతగా చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలిని వారి జీవితం పోరాట పటిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, వారి ఆశయ సాధనలో మనమంతా ముందుకు వెళ్ళామని అన్నారు. మహిళలు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించి నింగిలో సగం ఆకాశంలో సగం అన్నింటిలో సగం అని చెప్పడమే కాదు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, తోట రాజేంద్ర ప్రసాద్, కమీషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, రజక సంఘం నాయకులు కొండపాక శ్రీనివాస్, నల్ల సుమన్, కొలిపాక శంకర్, రాజమౌళి, ప్రతాప రాజు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి బొడ్డు రాజు, మండల నాయకులు నిమ్మటూరి సాయి కృష్ణ, గరిగే రాములు, అనుదీప్, సాయి, చందు, నిమ్మటూరి సాయి కృష్ణ, తాటిపాముల రాము, ఎర్ర శ్రీధర్, ఎర్ర నాగరాజు, ఎర్రపల్లి రమేష్, కుడికాలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్టర్ అవినీతిపై విచారణ జరపాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లాలోని రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్టర్ అవినీతిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్‌కు సిపిఎం ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్ వినతి పత్రాన్ని అందజేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్టర్ అవినీతికి పాల్పడుతున్నారని, కార్యాలయంలోకి వస్తున్న ప్రజల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని వారి పనులు నిలిపి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రిజిస్టర్ అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, సురేష్ తదితరులున్నారు.

## అల్పాహారం పంపిణీ చేసిన లయన్స్ క్లబ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుంచి చేస్తున్న నిత్య ఉచిత అల్పాహార పంపిణీలో భాగంగా మంగళవారం స్థానిక లక్ష్మినగర్‌లో నిరుపేదలకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక హనుమాన్ నగర్‌లో ఉచితంగా బిపి, షుగర్ నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కె.రాజేందర్, మీల్స్ ఆన్ వీల్స్ కో ఆర్డినేటర్ బంక రామస్వామి, సెక్రటరీ పి.గోవర్ధన్ రెడ్డితోపాటు సీనియర్ లయన్ సభ్యులు గుండా వీరేశం, తానిపర్తి గోపాల్ రావు, సుధాకర్ తదితరులున్నారు.

## చిరుతపులి దాడిలో గొర్రె మృతి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన ధోకె రాజయ్య అనే గొర్రెల కాపరి యొక్క గొర్రెపై సోమవారం కొత్తకుంట సమీపంలో కర్షల బోరు వద్ద చిరుత పులి దాడి చేసి చంపిందని కాపరి ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపాడు. గతంలో కూడా ఈ ప్రాంతంలో చిరుతపులి దాడికి ఓ మేక మృతి చెందింది. తరుచుగా జరుగుతున్న చిరుత పులుల దాడికి పశువుల కాపర్లు భయాందోళనకు గురవుతున్నారు

## వీర వనిత చాకలి ఐలమ్మ

శాయంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.చాకలి ఐలమ్మ 39వ వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్థంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమికొరకు భుక్తి కొరకు వెట్టిచాకిరి విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు,రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరవనిత ఐలమ్మఅని,కొంగు నడుముకు చుట్టి,కొడవలొ చేతపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్థంతి,జయంతి వేడుకలను కూడా అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జగిత్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టం బహుకరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సమాజంలో సేవచేయడం వల్ల తృప్తితో పాటు గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టం బహుకరించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ సేవచేయడం చాలా గొప్ప గుణమని,ఇతరులకు చేయూతనివ్వచ్చని తోటి వారికి సహాయం అందించినట్లవుతుందని చెప్పారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవా భావానికి సమయం కేటాయించాలని చెప్పారు.ప్రతి ఒక్కరు కనీస కర్తవ్యంగా సమాజానికి బాసటగా నిలిచి అభివృద్ధి పర్చాలని కోరారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు నాణ్యతమైన విద్యతో పాటు అంకితభావంతో సేవలను అందిస్తున్నదని చెప్పడంతో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.ఇందుకు నిదర్శనం పలు సేవా కార్యక్రమాలని చెప్పారు.నేడు జగిత్యాల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర బాలికల జూనియర్ కళాశాలకు పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టంను బహుకరించడం జరిగిందని చెప్పారు.ఈ సేవాతో విద్యార్థులకు పరోక్షంగా సేవను అందించిన వారవుతామని చెప్పారు.అదే విధంగా త్వరలో కరీంనగర్,మెదక్,నిజాంబాద్,అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల్లో బరిలో ఉంటున్నారని పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాని అదే విధంగా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని ముఖ్యంగా జీవనోపాధి సమస్య,కనీస వేతనం,మౌళిక సదుపాయాలు తదితర అంశాలు ప్రధానంగా ఉన్నాయని చెప్పారు.జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ దాసరి నాగభూషణం,అలియా మక్సూర్‌లు మాట్లాడుతూ ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి సేవా భావ విషయంలోనూ అగ్రస్థానంలో ఉంటానని సహాయం చేస్తుంటారని ప్రశంసించారు.ఎన్నికల రణరంగంలోకి పోటీలు నిలబడుతున్న వారికి ప్రత్యేక అభినందలు తెలిపి విజయం ఆకాంక్షించారు.విద్యార్థుల పట్ల ఉదార స్వభావాన్ని చూపిన నరేంధర్‌రెడ్డిని ప్రిన్సిపల్,సిబ్బంది ఆప్యాయంగా సన్మానించి ముందస్తుగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వాలు ప్రారంభం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బిజెపి సిద్ధాంతాలు నచ్చిన వారు స్వచ్ఛంధంగా సభ్యత్వాలు స్వీకరించాలని పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కార్యక్రమ కో ఆర్డినేటర్ కొలిపాక శ్రీనివాస్, కో కో ఆర్డినేటర్ లు యంసాని శశిధర్, నరాల రాజశేఖర్, సీనియర్ నాయకులు మెరుగు రాజిరెడ్డి, న్యాయవాదులు కేసరి శేషయ్య, గూడూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు జెల్ల సుధాకర్, ముత్యం రావు, తూముల శ్రీనివాస్, ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు పైళ్ళ వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్ఐ అశోక్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్లకు మంగళవారం ఎస్ఐ అశోక్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... ఆటోలకు సంబంధిత పేపర్స్ ఉండాలని, ఆటోలకు బండి కాగితాలతో పాటు ఇన్సూరెన్స్ మొదలగు పేపర్లతో పాటు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉండాలని, ఆటోలకు సీరియల్ నెంబర్లు ఉండాలని, అదే విధంగా కుటుంబ సభ్యులకు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు టర్నింగ్ వద్ద వేగంగా పోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని డ్రైవర్లకు అవగాహన కల్పించారు.